# మే 2020 కరెంట్ అఫైర్స్

## తెలుగులో

SmartPrep.in

# మే 2020 కరెంట్ అఫైర్స్


| S No | అంశం | పేజి సంఖ్య |
|---|---|---|
| 1 | అంతర్జాతీయం | 3-5 |
| 2 | జాతీయం | 6-10 |
| 3 | రాష్ట్రీయం | 11-20 |
| 4 | ఆర్థిక రంగం | 21-32 |
| 5 | నియామకాలు | 33-36 |
| 6 | అవార్డులు | 37-37 |
| 7 | వార్తలో వ్యక్తులు | 38-43 |
| 8 | వార్తల్లో ప్రదేశాలు | 44-46 |
| 9 | నివేదికలు & సర్వేలు | 47-55 |
| 10 | క్రీడలు | 56-57 |
| 11 | మరణాలు | 58-59 |
| 12 | సైన్స్ అండ్ టెక్నాలజీ | 60-65 |


SmartPrep.in

# 1.అంతర్జాతీయం

¤ హాంకాంగ్ జాతీయ భద్రతా బిల్లుకు చైనా ఆమోదం

హాంకాంగ్ స్వయం ప్రతిపత్తి హోదా కోల్పోయేలా తీసుకొచ్చిన జాతీయ భద్రతా బిల్లును చైనా పార్లమెంటు 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' ఆమోదించింది. దీంతో 'ప్రపంచ వాణిజ్య కేంద్రం'గా ఉన్న గుర్తింపు హాంకాంగ్ కోల్పోయే ప్రమాదముంది.

» ఈ చట్టం కారణంగా హాంకాంగ్ చైనాలో ఒక భాగంగా మారిపోతుంది.

బిల్లులోని అంశాలు..

బిల్లులోని నిబంధనల ప్రకారం హాంకాంగ్‌పై చైనా ప్రభుత్వానికి తిరుగులేని అధికారాలు వస్తాయి. చైనా ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించినా, దేశం నుంచి విడిపోతామని నినదించినా, విదేశీ జోక్యాన్ని ప్రోత్సహించినా నేరాలవుతాయి. ఆందోళనకారులపై 'ఉగ్రవాద' ముద్ర వేసేందుకు వీలవుతుంది. చైనా భద్రతా దళాలు ఈ నగరంలో ప్రవేశించి చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

¤ భారత్ కంటే 3 రెట్లు ఎక్కువగా చైనా రక్షణ బడ్జెట్

కరోనా వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అవుతున్నా.. చైనా మాత్రం తన రక్షణ బడ్జెట్‌ను మరింత పెంచింది. 2019తో పోలిస్తే 6.6 శాతం మేర ఎక్కువ కేటాయింపులు చేసింది. మొత్తం మీద 179 బిలియన్ డాలర్ల(సుమారు రూ.13.59లక్షల కోట్ల)ను రక్షణ పద్దు కింద కేటాయించింది.

» ఇది భారత సైనిక బడ్జెట్ కన్నా దాదాపు మూడు రెట్లు అధికం.

¤ కుక్కకు డాక్టరేట్ ఇచ్చిన వర్జీనియా వర్శిటీ

అమెరికాలోని వర్జీనియా టెక్ యూనివర్శిటీ కుకకకు గౌరవ డాక్టరేట్ డిగ్రీని పరదానం చేసింది. దాని పేరు మూస్ డేవిస్. యూనివర్సిటీలో నిరవహించిన అనేక కారయకరమాల్లో విద్యార్థులకు, సిబ్బందికి సహాయపడినట్లు, దాన్ని గుర్తించి మూస్‌కు వెటర్నర్ మెడిసిన్‌లో డాక్టరేట్ ఇచ్చినట్లు వర్శిటీ అధికారులు పేర్కొన్నారు.

¤ యూకే పార్లమెంట్‌కు కొత్త వీసా విధానం

బ్రిటన్‌లో ఉద్యోగం పొందేందుకు, అక్కడ ఉండేందుకు పాయింట్స్ ఆధారిత వీసా విధానాన్ని బ్రిటన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. దీని ప్రకారం వయస్సు నైపుణ్యాల ఆధారంగా పాయింట్స్ కేటాయించి, ఆ ప్రకారం వీసాలు జారీచేయనున్నారు. ఇందులో కనీసం 70 పాయింట్లు రావాలి.

» ఈ విధానం 2021 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

¤ ఉపగ్రహాల రక్షణకు జపాన్ అంతరిక్ష దళం

శత్రు దేశాల దాడి, అంతరిక్షంలోని వ్యర్థాల నుంచి తమ ఉపగ్రహాలను రక్షించుకునేందుకు జపాన్ అంతరిక్ష రక్షణ దళాన్ని ప్రారంభించింది. ఆ దేశ స్వీయ వాయు రక్షణ దళంలో భాగంగా 20 మందితో కూడిన స్పేస్ ఆపరేషన్స్ స్క్వాడ్రన్‌ను ఏర్పాటు చేసింది.

» జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థతోపాటు, అమెరికా స్పేస్ కమాండ్‌తో కలిసి ఇది పని చేస్తుంది.

» ఈ స్క్వాడరన్ 2023 నుంచి పూర్తిస్థాయిలో పనిచేయనుంది.

¤ అమెరికాలో ర్యాపిడ్ పరీక్షలకు ఎఫ్‌డీఏ అనుమతి

కొవిడ్-19 రోగులను వేగంగా గుర్తించేలా యాంటీజెన్ పరీక్షలు నిర్వహించేందుకు అమెరికా ఆహార, ఔషధ సంస్థ(ఎఫ్‌డీఏ) తొలిసారిగా అనుమతి ఇచ్చింది. క్విడెల్ కార్పొరేషన్‌కు ఈ బాధ్యత అప్పగించింది. ఈ పరీక్షల్లో ఫలితాలు వేగంగా, నిమిషాల వ్యవధిలోనే వస్తాయి.

¤ మశూచిపై విజయానికి గుర్తుగా స్టాంప్ ఆవిష్కరణ

ప్రపంచం నుంచి మశూచిని నిర్మూలించి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో), ఐరాస పోస్టల్ ఏజెన్సీలు సంయుక్తంగా స్టాంప్ ఆవిష్కరించాయి.

» 1967లో పోస్టల్ స్టాంపుల ద్వారా మశూచి నిర్మూలనకు విస్తృత ప్రచారం జరిగిందని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్-జనరల్ టెడ్రోస్ అధనామ్ తెలిపారు.

SmartPrep.in

## ౨.జాతీయం

¤ యూపీలో వలస కూలీల కోసం కమిషన్ ఏర్పాటు

ఉతతొర్ పరదేశ్‌లోని కార్మికులకు ఉపాధి, సామాజిక భద్రత కల్పించేందుకు 'మైగ్రేషన్ కమిషన్'ను ఏర్పాటు చేస్తునన్ట్లు ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మే ౨౪ వరకు దాదాపు ౨౩లక్షల మంది వలస కార్మికులు వివిధ రాష్ట్రాలు నుంచి యూపీకి వచ్చారు.

» దేశంలో ఏ రాష్ట్రమైనా తమ కార్మకుల సేవలు వినియోగించుకోవాలంటే ఇకపై ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.

¤ భారత్‌లో 3.౨౦ కోట్లకు పైగా పెండింగ్ కేసులు

దేశవ్యాప్తంగా 3.౨౦కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వి.చంద్రచూడ్ తెలిపారు. పెండింగ్ కేసుల్లో 3౨ శాతం ఏడాదిలోపు దాఖలైనవని, ౨8శాతం కేసులు ఒకటి నుంచి మూడేళ్లలోపువని తెలిపారు. 30 ఏళ్లపైబడ్డ కేసులు 0.౨6 శాతం వరకు ఉన్నాయని తెలిపారు.

» గడిచిన నెల రోజుల్లో 3,049 సివిల్ కేసులు, 90,74౨ క్రిమినల్ కేసులు దాఖలయ్యాయని వీటిలో 83౨ సివిల్ కేసులు, 40,095 క్రిమినల్ కేసుల విచారణ ముగిసినట్లు తెలిపారు.

¤ భారత్‌లో విమాన ఛార్జీలపై 3 నెలల నియంత్రణ

దేశంలో మే ౨5 నుంచి విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణ సమయాన్ని అనుసరించి టికెట్ ధరలపై నియంత్రణ అమలుచేస్తామని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి తెలిపారు. ప్రయాణ సమయం ఆధారంగా మొత్తం మార్గాలను ఏడు విభాగాలుగా విభజించారు. ఛార్జీలు కనిష్ఠంగా రూ.౨,000; గరిష్ఠంగా రూ.18,000గా నిర్ణయించారు. ఈ ఉత్తర్వులు ఆగస్టు ౨4వ తేదీ వరకు అమల్లో ఉంటాయన్నారు.

¤ భారత్‌లో ప్రతి లక్ష జనాభాకు 7.1 కరోనా కేసులు

భారతదేశంలో పరస్తుతం ప్రతి లక్ష జనాభాకు 7.1 చొప్పున కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి లక్ష జనాభాకు 60 కేసులు వచ్చాయని పేర్కొంది.

» ప్రతి లక్ష మందికి అమెరికాలో 431 కేసులు, రష్యాలో 195, యూకేలో 361, స్పెయిన్‌లో 494, ఇటలీలో 37౨, బ్రెజిల్‌లో 104, జర్మనీలో ౨10, టర్కీలో 180, ఫ్రాన్స్‌లో ౨09, ఇరాన్‌లో 145 కేసులు ఉనన్ట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

¤ సాక్షర భారత్ స్థానంలో పఢ్నా లిఖ్నా అభియాన్

దేశవ్యాప్తంగా అక్షరాస్యత పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'పఢ్నా లిఖ్నా అభియాన్' పథకానికి శ్రీకారం చుట్టింది. పదేళ్ల పాటు కొనసాగిన సాక్షర భారత్‌ను రద్దుచేసిన కేంద్రం దాని స్థానంలో ఈ పథకాన్ని తీసుకొచ్చింది.

» 2020-21 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 15 ఏళ్లు పైబడిన వారిలో 55లక్షల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రాష్ట్రాలకూ లక్ష్యాలను నిర్దేశించింది.

» ఈ పథకానికి అవసరమయ్యే బడ్జెట్‌లో కేంద్రం 60 శాతం, మిగతాది రాష్ట్రాలు భరించాలి.

¤ రాష్ట్రాలకు కేంద్రం సూచించిన మార్గదర్శకాలు.. నిబంధనలు

» 4 నెలల వ్యవధిలో 120 గంటలపాటు చదువు నేర్పుతారు. తర్వాత జాతీయ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ప్రాథమిక అక్షరాస్యత అంచనా పరీక్ష నిర్వహిస్తారు. 40 శాతం మార్కులు సాధిస్తే సర్టిఫికెట్ ఇస్తారు.

» పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి, రాష్ట్రస్థాయిలో సీఎం/విద్యాశాఖ మంత్రి ఛైర్మన్‌గా జాతీయ, రాష్ట్ర అథారిటీలు ఉంటాయి.

» బీఈడీ, డీఈడీ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులను స్టూడెంట్ వాలంటీర్లుగా నియమిస్తారు. ఒక్కొక్కరు 8-10 మందిని అక్షరాస్యులుగా మార్చాలి. గ్రామస్థాయిలో ప్రధానోపాధ్యాయుడిని విలేజ్ లిటరసీ సూపర్‌వైజర్‌గా, మరో ఉపాధ్యాయుడిని విలేజ్ లిటరసీ టీచర్‌గా నియమిస్తారు. గ్రామస్థాయిలో కార్యక్రమం అమలు బాధ్యత పంచాయతీదే.

¤ పుట్టపాక తెలియా రుమాలుకు జీఐ గుర్తింపు

యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకలోని చేనేత మగ్గాలపై తయారయ్యే తెలియా రుమాలుకు జియోగ్రాఫికల్ ఇండెక్స్(జీఐ) గుర్తింపు లభించింది.

» 2017లో జాతీయ హస్తకళల పురస్కార గ్రహీత, పద్మశ్రీ గజం గోవర్ధన పుట్టపాక చేనేత క్లస్టర్ పేరిట జీఐ ట్యాగు కోసం దరఖాస్తు చేయగా.. జీఐ కమిటీ గుర్తింపు ఇచ్చింది.

¤ కరోనా కేసుల్లో ప్రపంచంలో 12వ స్థానానికి చేరిన భారత్

కరోనా వైరస్ ప్రభావిత దేశాల్లో ప్రస్తుతం చైనా 11వ స్థానంలో ఉండగా, భారత్ 12వ స్థానంలో ఉంది. క్రియాశీల కేసుల్లో ఎనిమిదో స్థానంలో నిలిచింది.

» చైనాలో కేసుల సంఖ్య 82,900 దాటగా, కేంద్ర వైద్యఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం మే 12 నాటికి భారత్‌లో కేసులు 70,756కి చేరాయి.

¤ రామజన్మభూమి తీర్థక్షేత్ర విరాళాలకు ఆదాయపు పన్ను రాయితీ

అయోధ్యలో రామాలయం నిర్మించేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్టుకు ఇచ్చే విరాళాలపై కేంద్ర పరభుత్వం పన్నురాయితీ కల్పించింది.

» సెక్షన్ 80 జి కింద ఆదాయపు పన్ను రాయితీ ఇస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధీనంలోని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) నోటిఫికేషన్ జారీ చేసింది.

¤ మానససరోవరానికి రహదారిని ప్రారంభించిన రకషణ మంత్రి

ఉత్తరాఖండ్‌లోని దార్చులా నుంచి లిపులేఖ్ కనుమ వరకు 80 కి.మీ. పొడవున.. సముద్ర మట్టానికి 17వేల అడుగుల ఎత్తులో నిర్మించిన రహదారిని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు.

» ఇంతకుముందు కైలాస్-మానససరోవర్ వెళ్లడానికి మూడు వారాల సమయం పడుతుండగా.. ఈ రహదారి కారణంగా వారంలోనే యాత్ర ముగించే అవకాశం ఉంది.

» చైనా సరిహద్దులో ఉండే ఈ ప్రాంతంలో.. రహదారి ద్వారా సైనిక బలగాలను వేగంగా తరలించడానికి వీలు కలుగుతుంది.

¤ ఎస్‌బీఐ గృహరుణ వడ్డీరేటలలో మార్పులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) గృహరుణ వడ్డీరేట్లలో మార్పులు చేసింది. నిధుల వ్యయం ఆధారిత రుణ రేటును (ఎంసీఎల్ఆర్) 7.4 శాతం నుంచి 7.25 శాతానికి బ్యాంక్ కుదించింది. మే 10 నుంచి ఇది అమల్లోకి రానుంది.

» 'ఎస్‌బీఐ వుయ్‌కేర్ డిపాజిట్' పేరుతో సీనియర్ సిటిజన్లకు ప్రారంభించిన ప్రత్యేక డిపాజిట్ పథకంలో వారికి 0.3% అదనంగా వడ్డీ లభించనుంది. 5 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలానికి డిపాజిట్లు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేక పథకం సెప్టెంబరు 30 వరకు అందుబాటులో ఉండనుంది.

¤ పదవీ విరమణ వయసు పెంపు

తమిళనాడు రాష్ట్రంలో పరభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 నుంచి 59 సంవతసరాలకు పెంచుతూ ముఖయమంత్రి పళనిస్వామి ఉతతర్వులు జారీ చేశారు.

¤ భారత్‌లో అత్యధిక జననాల రేటు

భారత్‌లో 2020 మార్చి 11 నుంచి డిసెంబర్ 16 మధ్య కాలంలో రెండు కోట్ల మంది శిశువులు పుడతారని యునిసెఫ్ వెలల్డించింది. దీంతో దేశంలో అత్యధిక జననాల రేటు నమోదవుతుందని తెలిపింది. తర్వాతి స్థానాల్లో చైనా(1.3 కోట్లు), నైజీరియా(60 లక్షలు), పాకిస్థాన్(50 లక్షలు), ఇండోనేషియా(40 లక్షలు), అమెరికా(30 లక్షలు) ఉన్నాయని వివరించింది.

¤ ఉగ్రవాది రియాజ్ నయ్‌కూ హతం

హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలో టాప్ కమాండర్, కరడుగట్టిన ఉగ్రవాది రియాజ్ నయ్‌కూ(35)ను భారత భద్రతా బలగాలు అతడి సొంత గ్రామంలో హతమార్చాయి. ఎనిమిదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న రియాజ్‌ను జమ్ముకశ్మీర్‌లోని పుల్వామా జిల్లా బీఘ్‌పొరా గ్రామంలో స్థానిక పోలీసులు, ఆర్మీ 55 రాష్ట్రీయ రైఫిల్స్, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ జరిపి పెద్ద విజయం సాధించాయి. రియాజ్ 2012లో ఈ ముష్కర గ్రూపులో చేరక ముందు గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసేవాడు. అతడి తలపై రూ.12లక్షల రివార్డు కూడా ఉంది. హిజ్బుల్ కమాండర్ బుర్హాన్ వనీ హతమైన తర్వాత ఆ బాధ్యతల్ని రియాజ్ చేపట్టాడు. మరో కీలక ముష్కరుడు జాకీర్ మూసా ఈ సంస్థ నుంచి వేరైన తర్వాత రియాజే కీలక వ్యక్తిగా మారాడు.

¤ ముకేశ్‌దే మొదటి స్థానం

ఫోర్బ్స్ ఇండియా బిలియనీర్ల జాబితా 2020లో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ దేశంలో అత్యంత శ్రీమంతుడిగా అగ్రస్థానంలో నిలిచారు. 36.8 బిలియన్ డాలర్ల సంపదతో మరోసారి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. అవెన్యూ సూపర్‌మార్ట్స్ (డి-మార్ట్) అధిపతి రాధాకిషన్ దమానీ 13.8 బిలియన్ డాలర్లతో రెండు, హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ (11.9 బిలియన్ డాలర్లు) మూడో స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఉదయ్ కోటక్ (10.4 బిలియన్ డాలర్లు), గౌతమ్ అదానీ (8.9 బిలియన్ డాలర్లు), సునీల్ మిత్తల్ (8.8 బిలియన్ డాలర్లు), సైరస్ పూనావాలా (8.2 బిలియన్ డలర్లు), కుమార్ మంగళం బిర్లా (7.6 బిలియన్ డాలర్లు), లక్ష్మీ మిత్తల్ (7.4 బిలియన్ డాలర్లు), అజీమ్ ప్రేమ్‌జీ, దిలీప్ సంఘ్వీ (6.1 బిలియన్ డాలర్లు)లు చోటు దక్కించుకున్నారు. మార్చి 18 నాటికి అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం ఈ జాబితాను ఫోర్బ్స్ రూపొందించింది.

» ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలు: మురళి దివి, ఆయన కుటుంబం (3.5 బిలియన్ డాలర్లు), పి.పి.రెడ్డి (1.6 బి.డాలర్లు), పి.వి.కృష్ణారెడ్డి (1.6 బి.డాలర్లు), పి.వి.రాంప్రసాద్ రెడ్డి (1.4 బి.డాలర్లు)లకు చోటు దక్కింది.

» ప్రపంచవ్యాప్తంగా ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో జెఫ్ బెజోస్ 113 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో నిలిచారు. బిల్‌గేట్స్ (98 బి.డాలర్లు) రెండో స్థానం పొందగా.. ఆ తర్వాతి స్థానాల్లో బెర్నార్డ్ ఆర్నాల్ట్, కుటుంబం (76 బి.డాలర్లు), వారెన్ బఫెట్ (67.5 బి.డాలర్లు), లారీ ఎలిసన్ (59 బి.డాలర్లు) నిలిచారు.

¤ పార్లమెంట్ పరిశ్రమల స్థాయీ సంఘం ఛైర్మన్‌గా కేకే

పార్లమెంట్ పరిశ్రమల స్థాయీ సంఘం ఛైర్మన్‌గా తెరాస ఎంపీ కె.కేశవరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.

SmartPrep.in

# 3.రాష్ట్రీయం

(ఆంధ్రప్రదేశ్)

¤ ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా వాణీమోహన్

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా జి.వాణీమోహన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె సహకారశాఖ కమిషనర్‌గా ఉన్నారు.

» ఎన్నికల కమిషనర్ కార్యదర్శితో పాటు సహకార శాఖ కమిషనర్, ఏపీ డెయిరీ అభివృద్ధి సమాఖ్య ఎండీ, పురావస్తు, మ్యూజియంల శాఖ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్నీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

(తెలంగాణ)

¤ జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ ఆర్జీఎంగా ఎ.బ్రిట్టో

జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ తెలంగాణ, ఏపీ ప్రాంతీయ జనరల్ మేనేజర్(ఆర్జీఎం)గా ఎ.బ్రిట్టో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆ పదవిలో ఉన్న ఎంవీ సుధాకర్ పదవీ విరమణ చేశారు.

» తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ కేంద్రంగా సంస్థ కార్యకలాపాలు సాగుతున్నాయి. ఇక్కడి నుంచే పలు రాష్ట్రాలకు అవసరమైన 18 రకాల ఆహారపంటల విత్తనాలు, 15 రకాల కూరగాయల విత్తనాలు సరఫరా చేస్తుంది.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీ ఆప్కో ఎండీగా బి.ఆర్.అంబేడ్కర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం (ఆప్కో) వైస్‌ఛైర్మన్, ఎండీగా ఐఏఎస్ అధికారి బి.ఆర్.అంబేడ్కర్‌ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్నారు. చేనేత, జౌళిశాఖ డైరెక్టర్‌గా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది.

» విజయనగరం జిల్లా సంయుక్త కలెక్టర్ (గ్రామ, వార్డు సచివాలయాలు, అభివృద్ధి) ఆర్.మహేష్‌కుమార్‌కి ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో బాధ్యతలు అప్పగించింది.

(తెలంగాణ)

¤ హెచ్‌సీయూకు పీఎంఆర్ఎఫ్ మంజూరు హోదా

దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లోని పరిశోధక విద్యార్థులకు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి పరిశోధక నిధి(పీఎంఆర్ఎఫ్)కి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) ఎంపికైంది.

» ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్, ఐఐఎస్‌తో పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి పీఎంఆర్ఎఫ్ మంజూరు హోదా ఇస్తూ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ చేసింది.

» 2018-19 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రకటించింది. 2020-21 విద్యాసంవత్సరం నుంచి అమలుకు నిర్ణయించింది.

» దేశంలో ఎన్ఐఆర్ఎఫ్‌లో 25లోపు ర్యాంకులు సాధించిన విద్యాసంస్థలకు పథకం వర్తిస్తుంది. ఇందులో హెచ్‌సీయూ 11వ స్థానంలో ఉంది. ఈ పథకం కింద హెచ్‌సీయూకు 17 ఫెలోషిప్‌లు దక్కే అవకాశం ఉంది.

» వీటిని పీహెచ్‌డీ చేసే విద్యార్థులకు ప్రవేశాల సందర్భంగా అందిస్తారు. ప్రతి పరిశోధక విద్యార్థికి నెలకు రూ.70 వేల ఉపకారవేతనం, ఏటా రూ.2 లక్షల చొప్పున కంటింజెన్సీ నిధిని మంజూరు చేస్తారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ రెరా ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా హైకోర్టు చీఫ్ జస్టిస్

ఆంధ్రప్రదేశ్‌లో స్థిరాస్తి వ్యాపార నియంత్రణ సంస్థ(రెరా)లో ఇకపై నియమించే పాలకవర్గ, అప్పీలేట్ ట్రైబ్యునల్ ఛైర్మన్, సభ్యులకు సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించింది.

» ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి, సభ్యులుగా పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి వ్యవహరించనున్నారు. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

» ఇప్పటికే నియమించిన రెరా ఛైర్మన్, డైరెక్టర్లు ప్రస్తుతం కొనసాగుతున్నారు. అప్పీలేట్ ట్రైబ్యునల్ ఛైర్మన్‌ను కూడా ఇటీవల నియమించారు. ట్రైబ్యునల్‌లో మరో ముగ్గురు సభ్యులను ఎంపిక చేయాల్సి ఉంది.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీలో కరోనా సేవలకు మైత్రి రోబో

విజయవాడ కొవిడ్-19 ఆసుపత్రిలో రోగులకు సేవలు చేసేందుకు మైత్రి రోబోను రూపొందించారు. దీన్ని సర్క్యూట్ గ్రిడ్ ఎలక్ట్రానిక్స్, హార్ష అకాడమీ సంయుక్తంగా తయారుచేశాయి. రోబోను కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్‌కు సంస్థ ప్రతినిధులు అందజేశారు.

» ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతున్న కరోనా బాధితులకు మందులు, ఆహారం అందించడం వంటి సేవల కోసం దీన్ని తయారుచేశారు.

» ఇది వైఫై టెక్నాలజీతో పని చేస్తుంది. 20 అడుగుల దూరం నుంచి మొబైల్ ఫోను ద్వారా ఆపరేట్ చేస్తూ కరోనా బాధితులకు సేవలందిస్తుంది.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీకి విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు టాస్క్‌ఫోర్స్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

» టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్‌గా పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వళవన్, సభ్యులుగా ఆదిత్యనాథ్ దాస్, ఎస్.ఎస్.రావత్, గోపాలకృష్ణ ద్వివేది, నాగులాపల్లి శ్రీకాంత్, కోన శశిధర్ వ్యవహరిస్తారు. సమన్వయకర్తగా పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్రమణ్యం ఉంటారు.

» కరోనా ప్రభావంతో చైనాలో పెట్టుబడులకు పలు దేశాలు ముందుకు రావడంలేదు. అనువైన ప్రాంతాల కోసం ఆయా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు టాస్క్‌ఫోర్స్ వేదికగా పనిచేస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

(తెలంగాణ)

¤ 2019-20లో తెలంగాణ ఐటీ ఎగుమతుల వృద్ధి 17.93 శాతం

2019-20 సంవత్సరానికి రాష్ట్ర ఐటీ ఎగుమతులు 17.93 శాతం పెరిగినట్లు తెలంగాణ ఐటీశాఖ వెల్లడించింది. జాతీయ సగటు 8.09 శాతంగా నమోదైంది. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఐటీ ఎగుమతులు 10.6 శాతం నుంచి 11.6 శాతానికి పెరిగాయి.

» 2019-20 ఏడాదికి తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.1,28,807 కోట్లకు చేరాయి. కొత్తగా 39,093 మందికి ఐటీ ఉద్యోగాలు లభించాయి. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,82,126గా నమోదైంది.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీ హైకోర్టు ఏఎస్‌జీగా హరినాథ్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేంద్రప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు సహాయ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ)గా ఎన్.హరినాథ్ నియమితులయ్యారు. ఈ పదవిలో ఆయన మూడేళ్లు ఉంటారు.

» హరినాథ్ 2015లో ఎన్ఐఏకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు.

(తెలంగాణ)

¤ ఫిక్కీ మహిళా విభాగ హైదరాబాద్ ఛైర్‌పర్సన్‌గా ఉషారాణి

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) హైదరాబాద్ విభాగం నూతన ఛైర్‌పర్సన్‌గా పోల్మన్ ఇన్‌స్ట్రుమెంట్స్ వ్యవస్థాపక డైరెక్టర్ ఉషారాణి మన్నె బాధ్యతలు స్వీకరించారు. ఆమె 11 ఏళ్లుగా ఎఫ్ఎల్ఓలో వివిధ స్థాయిల్లో పనిచేశారు.

» యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (వైఎఫ్ఎల్ఓ) ఛైర్‌పర్సన్‌గా పోకర్ణ డైరెక్టర్ అపూర్వ జైన్ ఎన్నికయ్యారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ప్రవాసాంధ్ర తెలుగు వ్యవహారాల ఉప సలహాదారుగా చంద్రహాసరెడ్డి

ప్రవాసాంధ్ర తెలుగు వ్యవహారాల ఉప సలహాదారుగా కడప జిల్లాకు చెందిన పెద్దమల్లు చంద్రహాసరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్లపాటు ఆ పదవిలో ఉంటారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీ డీసీసీబీ, ఆర్ఆర్‌బీలకు నాబార్డు రూ.2,500 కోట్ల రుణం

కరోనా నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ), ప్రాంతీయ గ్రామీణబ్యాంకు(ఆర్ఆర్‌బీ)లకు జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రూ.2,500 కోట్ల రుణం మంజూరు చేసింది.

» అర్హులైన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలిచ్చేందుకు ఈ నిధులు కేటాయించినట్లు నాబార్డు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయ సీజీఎం సెల్వరాజ్ తెలిపారు. 13 డీసీసీబీలకు రూ.1,300 కోట్లు, 4 ఆర్ఆర్‌బీలకు రూ.1,200 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీలో లోకాయుక్తకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమాన హోదా

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమాన హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

(తెలంగాణ)

¤ తెలంగాణలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా పురపాలిక బడ్జెట్ సమావేశం

కరోనా నేపథ్యంలో తెలంగాణలో తొలిసారిగా సూర్యాపేట పురపాలిక బడ్జెట్ సమావేశాన్ని టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద నుంచే కౌన్సిలర్లు చరవాణి ద్వారా తమ అభిప్రాయాలు తెలియజేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 128.95 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించి ఆమోదించారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఎస్ఈబీ కమిషనర్‌గా వినీత్ బ్రిజిలాల్

ఇసుక, మద్యం అక్రమ రవాణా నియంత్రణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) కమిషనర్‌గా వినీత్ బ్రిజిలాల్‌ను ప్రభుత్వం నియమించింది. ఐజీ స్థాయి అధికారిగా ఉన్న ఆయన ప్రస్తుతం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

» కొత్తగా ఏర్పాటైన ఈ శాఖకు ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శిగా డీజీపీ (పోలీసు దళాల అధిపతి) వ్యవహరిస్తారని ప్రభుత్వం పేర్కొంది.

(తెలంగాణ)

¤ తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్‌గా ఎలీషా

తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్‌గా ఎం.ఎలీషా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈ స్థానంలో పనిచేసిన సంధ్యారాణి దిల్లీ పోస్టల్ సర్వీసెస్ బోర్డు (బ్యాంకింగ్ అండ్ డీబీటీ) సభ్యురాలిగా బదిలీ అయ్యారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ రెవెన్యూలోటు కింద ఏపీకి రూ.491 కోట్లు విడుదల చేసిన కేంద్రం

15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రెవెన్యూ లోటు కింద కేంద్ర ఆర్థికశాఖ ఆంధ్రప్రదేశ్‌కు రూ.491.41 కోట్లు విడుదల చేసింది. దేశంలోని 13 రాష్ట్రాలకు కలిపి రూ.6,157 కోట్లు విడుదల చేయగా..అందులో ఏపీకి రూ.491.41 కోట్లు దక్కింది.

» కేంద్ర పన్నుల్లో వాటా పంచిన తర్వాత.. రాష్ట్రాలకు ఏర్పడిన రెవెన్యూ లోటును భర్తీచేయడానికి ఈ మొత్తాన్ని విడుదల చేసింది.

¤ ఏపీలో ప్రొబేషనరీ ఐఏఎస్‌లకు మేజిస్ట్రేట్ అధికారాలు

ఆంధ్రప్రదేశ్‌లో 2019 బ్యాచ్‌కు చెందిన పదిమంది ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వీరంతా వివిధ జిల్లాల్లో అసిస్టెంట్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీ హైగ్రేడ్ స్టీల్స్ ఎండీగా షణ్మోహన్

ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ సగిలి షణ్మోహన్‌ను ఏపీ హైగ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్ ఎండీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఐఐసీ ఎక్స్‌అఫీషియో కార్యనిర్వహక డైరెక్టర్‌గా కూడా ఆయన వ్యవహరిస్తారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీలో సిట్ ప్రధాన న్యాయ సలహాదారు హోదా మార్పు

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో అమలుచేసిన విధానాలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) ప్రధాన న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తున్న ఇనకొల్లు వేంకటేశ్వర్లు హోదాలో ప్రభుత్వం మార్పుచేసింది.

» సిట్ తరఫున ఆయన కోర్టులో వాదనలు కూడా వినిపించనున్నారు దీంతో ఆయన హోదాను 'రిటెయినర్ అడ్వొకేట్ (చీఫ్ లీగల్ అడ్వైజర్)'గా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

¤ గ్యాస్ లీకేజీపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమ నుంచి స్టైరీన్ గ్యాస్ లీకేజి దుర్ఘటనపై దర్యాప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది.

» కమిటీకి రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ప్రభుత్వం ఛైర్మన్‌గా నియమించింది.

(తెలంగాణ)

¤ హైసియా నూతన కమిటీ ఎంపిక

హైసియా (హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్) నూతన అధ్యక్షుడిగా భరణి కుమార్ అరోల్ ఎన్నికయ్యారు. రెండేళ్ల పాటు (2020-22) ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. టెక్ట్రయాడ్ ఇంక్. అనే అమెరికా కంపెనీకి భారతీయ సబ్సిడరీ అయిన ఇన్ఫోపీర్స్ సొల్యూషన్స్‌కు భరణి కుమార్ సీఈఓగా వ్యవహరిస్తున్నారు. హైసియా ఉపాధ్యక్షుడిగా టెక్ ఎరా ఐటీ సొల్యూషన్స్ సీఈఓ కిరణ్ చెరుకూరి,. కార్యదర్శిగా ఎస్. ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా రాజ్‌కుమార్, కోశాధికారిగా మనిషా సాబూ వ్యవహరిస్తారు. మేనేజింగ్ కమిటీ సభ్యులుగా వినయ్ అగర్వాల్, జిగ్నేష్ తలసిల, కిషోర్ బొర్రా, శశిరెడ్డి, శ్రీధర్ చుండూరి ఎన్నికయ్యారు.

¤ రుణమాఫీ, రైతుబంధు నిధులు విడుదల

తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ అమలుకు రూ.1,200 కోట్లు, రైతుబంధు పథకానికి రూ.7,000 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి ప్రకటించారు. రూ.25 వేలలోపు రుణాలను ఒకేసారి రద్దు చేస్తున్న నేపథ్యంలో 6.10 లక్షల మంది రైతుల ఖాతాల్లో వెంటనే రుణమాఫీ నిధులను జమ చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.25 వేలకు మించి, రూ.లక్ష లోపు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 51 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమకానుందని తెలిపారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ విశాఖలో విషాదం

విశాఖపట్నంలోని ఆర్ఆర్ వెంకటాపురంలో ఉన్న ఎల్జీ పాలిమర్స్‌లో స్టైరీన్ వాయువు లీకై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 348 మంది బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వాయువు వ్యాపించిన పరిసరాల చుట్టుపక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జంతువులు, పక్షులూ మృత్యువాత పడ్డాయి. చెట్లు, మొక్కలు మాడిపోయాయి. కింగ్ జార్జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఏపీ సీఎం జగన్ పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారికి రూ.కోటి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ.10 లక్షలు ప్రకటించారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీలో మత్స్యకార భరోసా పథకాన్ని ప్రారంభించిన సీఎం జగన్

చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకాన్ని తీసుకొచ్చింది. దీన్ని ఏపీ సీఎం జగన్ ప్రారంభించారు.

» ఈ పథకం ద్వారా మత్స్యకార కుటుంబానికి రూ.10వేలు చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు. రాష్ట్రంలోని లక్షకు పైగా మత్స్యకార కుటుంబాలకు ఆర్థికసాయం అందనుంది.

» వేట చేస్తూ మరణించిన మత్స్యకారుని కుటుంబానికి చెల్లించే నష్టపరిహారాన్ని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు ప్రభుత్వం పెంచింది.

¤ రాయలసీమకు కృష్ణా జలాలు

రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కరవు నివారణకు ఏపీ ప్రభుత్వం రూ.6.829.15 కోట్లతో అయిదు నీటి పథకాలు చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిధులతో రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోతిరెడ్డిపాడు, బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్, కాలువల పనులు, గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో అదనపు ఇన్‌ఫాల్ రెగ్యులేటర్ నిర్మాణం, గాలేరు-నగరి, ఎస్ఆర్‌బీసీ కాలువల ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ పథకాల ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి రోజూ ఆరు నుంచి ఎనిమిది టీఎంసీలు తరలించేందుకు అధికారులు ప్రణాళికలు రచించారు.

¤ జిల్లాకు ముగ్గురు సంయుక్త కలెక్టర్లు

ఏపీ ప్రభుత్వం జిల్లాల్లోని రెండు సంయుక్త కలెక్టర్ పోస్టుల్ని మూడుకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

» జేసీ-1 పోస్టుని ఇకపై 'జాయింట్ కలెక్టర్, రైతు భరోసా, రెవెన్యూ'గా వ్యవహరిస్తారు. ఐఏఎస్ అధికారిని నియమిస్తారు. వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకారం, పశుసంవర్ధక, ఉద్యానం, మత్స్య, పట్టు పరిశ్రమలు, రెవెన్యూ, సర్వే, ప్రకృతి విపత్తుల నిర్వహణ, నీటి పారుదల, శాంతి భద్రతలు, ఎక్సైజ్, గనులు, ఇంధనం విభాగాలను పర్యవేక్షిస్తారు.

» కొత్తగా సృష్టించిన పోస్టుని 'జాయింట్ కలెక్టర్, గ్రామ, వార్డు సచివాలయాలు, అభివృద్ధి'గా పిలుస్తారు. దీనికి ఐఏఎస్ అధికారినే నియమిస్తారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్లు, పంచాయతీరాజ్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పాఠశాల, సాంకేతిక, ఉన్నత విద్యలు, పురపాలన, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, మీసేవ, ఆర్టీజీ, ఐటీ. ఇంధనం, నీటిపారుదల మినహా మిగిలిన ఇంజినీరింగ్ విభాగాలను ఈ అధికారికి కేటాయించారు.

» ప్రస్తుతం జేసీ-2గా వ్యవహరిస్తున్న పోస్టుని 'జాయింట్ కలెక్టర్, ఆసరా, అభివృద్ధి'గా పిలుస్తారు. ఇది నాన్ కేడర్ పోస్టు. రాష్ట్ర సివిల్ సర్వీస్(ఎస్‌సీఎస్)కు చెందిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లేదా ఆ హోదా కలిగిన అధికారితో సమాన వేతనం పొందుతున్న

నాన్-ఎస్‌సీఎస్ అధికారిని నియమిస్తారు. గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఏ, డ్వామా), మహిళా శిశు సంక్షేమం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మైనార్టీల సంక్షేమం, దేవాదాయ, నైపుణ్యాభివృద్ధి విభాగాలను ఈ అధికారి పరయవేక్షిస్తారు.

(తెలంగాణ)

¤ పెరిగిన భూగర్భ జల మట్టాలు

భూగర్భ జలశాఖ 'నీటి సంవత్సరాన్ని'ఏటా జూన్ నుంచి మరుసటి ఏడాది మే వరకు లెక్కిస్తుంది. గత నెలలో తెలంగాణ వ్యాప్తంగా 2019-2020 సంవతసర్ంలో భూగర్భ జల మట్టాలెలా ఉన్నాయనేది ఈ శాఖ 966 చోట్ల అధ్యయనం చేసింది.

» మొత్తం 13 జిల్లాల్లో సాధారణంకన్నా 23 నుంచి 46 శాతం దాకా అధిక వర్షపాతం నమోదైనట్లు తాజా నివేదికలో వెల్లడించింది.

» వనపర్తి జిల్లాలో 4.66 మీటర్లు, మెదక్ జిల్లాలో 22.12 మీటర్ల లోతున నీరునట్లు తెలిపింది.

» 2019 ఏప్రిల్‌తో పోలిస్తే 2020 ఏప్రిల్‌లో సగటున రాష్ట్రంలో 3.09 మీటర్ల వరకూ భూగర్భ జల మట్టాలు పెరిగాయి. అత్యధికంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 6.03 మీటర్లు పైకి వచ్చాయి.

» గత నీటి సంవత్సరంలో రాష్ట్ర సాధారణ వర్షపాతం 877 మిల్లీమీటర్లకు 1011 మి.మీ.లు నమోదుకాగా, అత్యధికంగా ములుగు జిల్లాలో 1,632, అత్యల్పంగా జోగులాంబ గద్వాలలో 530 మి.మీ.ల వర్షపాతం నమోదైంది.

» రాష్ట్రంలో 8 శాతం భూభాగంలో కనీసం 20 మీటర్ల లోతుకెళితే తప్ప నీటి జాడ లేదు. సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి, మెదక్ తదితర జిల్లాల్లో ఈ ప్రాంతాలున్నాయి.

(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)

¤ తెలుగు రాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తుల పరమాణస్వీకారం

ఏపీ, తెలంగాణ హైకోర్టులకు నియమితులైన నలుగురు న్యాయమూర్తులు పరమాణస్వీకారం చేశారు.

» బొప్పూడి కృష్ణమోహన్, కంచిరెడ్డి సురేష్‌రెడ్డి, కన్నెగంటి లలితకుమారి (లలిత) ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా.. ప్రధాన న్యాయమూర్తి(సీజే) జస్టిస్ జేకే మహేశ్వరి వారితో ప్రమాణం చేయించారు.

» బి.విజయ్‌సేన్‌రెడ్డిని తెలంగాణ హైకోర్టుకు న్యాయమూర్తిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్ ఆయనతో ప్రమాణం చేయించారు.

» కొత్తగా నియమితులైన వారితో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 21కి చేరగా.. కొత్త నియామకంతో తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 14కు చేరింది.

SmartPrep.in

# 4.ఆర్థిక రంగం

¤ ఎస్‌బీఐలో 'ఎఫ్ఐఎంఎం' విభాగం

బ్యాంకింగ్ సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావటం, సూక్ష్మ రుణ అవసరాలను తీర్చటం లక్ష్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రత్యేకంగా ఫైనాన్షియల్ ఇంక్లూజన్- మైక్రో మార్కెట్స్ (ఎఫ్ఐఎంఎం) విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇది జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

» అన్ని ఎస్‌బీఐ లోకల్ హెడ్ ఆఫీస్ (ఎల్‌హెచ్‌ఓ) కార్యాలయాల పరిధిలో జనరల్ మేనేజర్ ఈ విభాగానికి అధిపతిగా వ్యవహరిస్తారు. సూక్ష్మ, చిన్న వ్యాపార సంస్థలు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ విభాగాల రుణ అవసరాలను తీర్చడం వీటి పర్ధాన లక్ష్యం.

¤ 11 ఏళ్ల కనిష్ఠానికి భారత జీడీపీ: ఎన్ఎస్ఓ

కరోనా వైరస్ కారణంగా ఏపపడిన ఆర్థిక అనిశ్చితి కారణంగా 2020 జనవరి- మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధిరేటు 3.1 శాతానికి పడిపోయింది. ఫలితంగా 2019- 20 ఆర్థిక సంవత్సర వృద్ధిరేటు 4.2 శాతానికి పరిమితమైనట్లు జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన గణాంకాలు వెలలడిస్తున్నాయి. ఇది 11 ఏళ్ల కనిష్ఠం.

¤ 2019-20 ఆర్థిక ఏడాదిలో 13శాతం పెరిగిన ఎఫ్‌డీఐలు: డీపీఐఐటీ

2019-20 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐలు) పెరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్(డీపీఐఐటీ) గణాంకాలు వెల్లడించాయి. 2018-19 ఆర్థిక ఏడాదితో పోలిస్తే గత ఆర్థిక సంవతసరంలో ఎఫ్‌డీఐలు 13 శాతం పెరిగినట్లు తెలిపింది.

డీపీఐఐటీ వెలలడించిన అంశాలు..

» 2018-19లో 44.36 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎఫ్‌డీఐలు రాగా.. 2019-20లో 49.98 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి.

» 2019లో సర్వీస్ సెక్టార్‌లోకి అత్యధికంగా 7.85 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు రాగా.. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగంలో 7.67 బిలియన్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి.

» టెలికమ్యూనికేషన్ల రంగంలో 4.44 బిలియన్లు, ట్రేడింగ్ 4.57, ఆటోమొబైల్ 2.82, నిర్మాణ రంగంలో 2 బిలియన్లు, కెమికల్స్ సెక్టార్‌లోకి ఒక బిలియన్ అమెరికన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టబడులు వచ్చినట్లు గణాంకాలు వెల్లడించాయి.

» 2019-20 ఆర్థిక సంవతసరంలో భారత్‌లో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టిన దేశాల జాబితాలో 14.67 బిలియన్లతో సింగపూర్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో మారిషస్, నెదర్లాండ్స్, అమెరికా, కేమెన్ ఐలాండ్, జపాన్, ఫ్రాన్స్ దేశాలు ఉన్నాయి.

¤ భారత వృద్ధిరేటు 5 శాతం క్షీణిస్తుంది: ఎస్ అండ్ పీ

2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటు 5 శాతం మేర క్షీణిస్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ ఎస్ అండ్ పీ అంచనా వేసింది. కరోనా సంక్షోభం, లాక్‌డౌన్‌ల కారణంగా ఆర్థిక కార్యకలాపాలు స్తంభించడమే ఇందుకు కారణమని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షల కోట్ల కరోనా ప్యాకేజీ అందించామని చెబుతున్నా... వాస్తవంలో అది చాలా చిన్న మొత్తమని చెప్పింది.

» ప్రస్తుత సంక్షోభ ప్రభావం 2021 వరకు కొనసాగుతుందని అభిప్రాయపడింది.

¤ ఎస్‌బీఐ వడ్డీ రేట్లలో కోత

అన్ని వ్యవధుల ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తగ్గించింది. మేలో ఇప్పటికే ఒకసారి 0.2శాతం వడ్డీని తగ్గించిన బ్యాంకు మరోసారి 40 బేసిస్ పాయింట్ల మేరకు కోత పెట్టింది.

» ఆర్‌బీఐ రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. రూ.2 కోట్లకు మించిన డిపాజిట్లపై 0.5శాతం వడ్డీ తగ్గింది.

¤ 2020-21 భారత జీడీపీలో 5 శాతం తగ్గుదల: క్రిసిల్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2020-21లో భారత ఆర్థిక వ్యవస్థ 5 శాతం క్షీణించవచ్చని రేటింగ్‌సంస్థ క్రిసిల్ అంచనా వేసింది. స్వాతంత్ర్యం వచ్చాక భారత్ ఎదుర్కొంటున్న నాలుగో మాంద్యం ఇది. సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాక మొదటిది. అత్యంత అధ్వాన మాంద్యం కూడా ఇదేనని అంటోంది.

క్రిసిల్ సంస్థ పేర్కొన్న మరిన్ని అంశాలు..

» గత 69 ఏళ్లలో భారత్ మూడు సార్లు మాంద్యం బారిన పడింది. 1958, 1966, 1980 సంవత్సరాలలో అది కనిపించిందని తెలిపింది.

» తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్ 2020)లో భారత జీడీపీ 25 శాతం క్షీణించవచ్చని పేర్కొంది.

» వాస్తవ స్థూల దేశీయ ఉత్పత్తి(జీడీపీ)లో 10 శాతం మేర శాశ్వతంగా పోగొట్టుకోవచ్చు. అంటే కరోనాకు ముందు వృద్ధి రేట్లను వచ్చే మూడు ఆర్థిక సంవత్సరాల్లోపు చూడలేకపోవచ్చని చెప్పింది.

» పారిశ్రామికోత్పత్తి మార్చి నెలలో 16% పైగా క్షీణించింది. ఏప్రిల్ నెలలో ఎగుమతులు 60.3 శాతం తగ్గాయి. కొత్త టెలికాం వినియోగదార్లు 35 శాతం మేర తగ్గారు. రైల్వే సరుకు రవాణా 35% డీలా పడినట్లు వెల్లడించింది.

ఫిచ్ అంచనా సైతం..

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో -5 శాతం వృద్ధిరేటు నమోదు చేయొచ్చని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది. లాక్‌డౌన్ పరిస్థితులకు తోడు ఆర్థిక కార్యకలాపాలు మందగించడం ఇందుకు కారణమని పేర్కొంది.

ఎస్‌బీఐ అంచనా..

2019-20 చివరి త్రైమాసికం (జనవరి-మార్చి)లో దేశ జీడీపీ 1.2 శాతంగా నమోదు కావొచ్చని ఎస్‌బీఐ తన పరిశోధన పత్రంలో అంచనా వేసింది. మార్చి నెలలో ఏడు రోజుల లాక్‌డౌన్ కారణంగా ఆర్థిక వ్యవస్థ రూ.1.4 లక్షల కోట్ల మేర నష్టపోయి ఉండొచ్చని తెలిపింది.

» 2019-20లో 4.2 శాతం వృద్ధి; 2020-21లో -6.8 శాతం వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేసింది.

¤ భారత్‌లో రిటైల్ వ్యాణిజ్యంలో రూ.9 లక్షల కోట్ల నష్టం!

కరోనా వ్యాప్తి నివారించేందుకు దేశవ్యాప్తంగా విధించిన లాక్‌డౌన్‌తో పరిశ్రమలు, వ్యాపారాలు మూతపడ్డాయి. దీంతో గడిచిన 60 రోజుల్లో రిటైల్ వ్యాణిజ్యంలో సుమారు రూ. 9 లక్షల కోట్లు నష్టపోయినట్లు అఖిల భారత వ్యాపారుల సమాఖ్య(సీఏఐటీ) ప్రకటించింది. కేంద్ర, రాష్ట్రాలు జీఎస్టీ రాబడిలో సుమారు రూ. 1.5 లక్షల కోట్లు నష్టపోయినట్లు వెలల్డించింది.

¤ ఐఆర్ఎస్‌డీసీలో 24 శాతం వాటా కొనుగోలు చేయనున్న రైట్స్

ఇండియన్ రైల్వే స్టేషన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్ఎస్‌డీసీ)లో రైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 24 శాతం వాటాను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు రెండు సంసథ్ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

» ఐఆర్ఎస్‌డీసీ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్లలో పునరుద్ధరణ పనులు చేస్తుంది.

¤ ఆర్థికవ్యవస్థ ఊతానికి ఆర్‌బీఐ చర్యలు

ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) కొన్ని చర్యలను ప్రకటించింది. కీలక రేట్ల కోత, రుణ వాయిదాల మారటోరియం పొడిగింపు, ఎగుమతి- దిగుమతిదార్లకు ఊరట, ఎగ్జిమ్ బ్యాంకుకు సాయం వంటివి అందులో ఉన్నాయి.

ఆర్‌బీఐ ప్రకటించిన నిర్ణయాలు..

» రెపో రేటును 40 బేసిస్ పాయింట్లను తగ్గించి 4 శాతానికి పరిమితం చేసింది. 2000 సంవత్సరం తర్వాత ఇది ఈ స్థాయికి చేరడం ఇప్పుడే. రివర్స్ రెపో రేటును సైతం 3.75% నుంచి 3.35 శాతానికి చేరుస్తూ పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) నిర్ణయం తీసుకుంది.

» అన్ని బ్యాంకు రుణాలపై మారటోరియాన్ని మరో 3 నెలల పాటు అంటే జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు పొడిగించింది.

» ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు మాత్రం ప్రతికూలంగా నమోదుకావచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది.

» కార్పొరేట్ కంపెనీలకు ప్రస్తుత అర్హతగా ఉన్న మూలధనంపై 25% రుణ పరిమితిని 30 శాతానికి ఆర్‌బీఐ పెంచింది. అంటే పెద్ద కంపెనీలు బ్యాంకుల నుంచి మరిన్ని రుణాలను తీసుకోవడానికి వీలుకల్పించినట్లయింది.

» ఎగ్జిమ్ బ్యాంక్‌కు రూ.15,000 కోట్ల రుణ సహాయాన్ని అందించనుంది.

» ఎగుమతులకు ముందు, తర్వాత బ్యాంకుల నుంచి పొందే రుణాలకిచ్చే గరిష్ఠ గడువును ప్రస్తుత 12 నెలల నుంచి 15 నెలలకు ఆర్‌బీఐ పొడిగించింది. జులై 31లోగా చేసుకునే దిగుమతులకు చెల్లింపుల గడువును 6 నెలల నుంచి 12 నెలలకు పొడిగించింది.

¤ జియో ప్లాట్‌ఫామ్స్‌లో కేకేఆర్ రూ.11,367 కోట్ల పెట్టుబడి

అమెరికాకు చెందిన ప్రైవేటు ఈక్విటీ సంస్థ కేకేఆర్‌కు జియో ప్లాట్‌ఫామ్స్‌లో 2.32% వాటాను రూ.11,367 కోట్లకు విక్రయిస్తున్నట్లు ఆర్‌ఐఎల్ ప్రకటించింది. నెలరోజుల వ్యవధిలోనే జియో ప్లాట్‌ఫామ్స్‌లోకి ఇది అయిదో పెట్టుబడి.

» ఫలితంగా జియో ప్లాట్‌ఫామ్స్ ఈక్విటీ విలువ రూ.4.91 లక్షల కోట్లకు, ఎంటర్‌ప్రైజ్ విలువ రూ.5.16 లక్షల కోట్లకు చేరింది.

» ఆసియాలో కేకేఆర్ పెట్టిన అతిపెద్ద పెట్టుబడి ఇదే. తాజా లావాదేవీతో కలిపి జియో ప్లాట్‌ఫామ్స్‌లో ఇప్పటివరకు 17.12% వాటా విక్రయం ద్వారా రూ.78,562 కోట్ల నిధులు ఆర్‌ఐఎల్‌కు వచ్చాయి.

¤ రాష్ట్రాలకు రూ.46వేల కోట్లు మంజూరు చేసిన కేంద్రం

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా కింద మే నెలకు కేంద్ర ఆర్థిక శాఖ 28 రాష్ట్రాలకు రూ.46,038.70 కోట్లు మంజూరు చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,892.64 కోట్లు, తెలంగాణకు రూ.982 కోట్లు రానున్నాయి.

» 2020-21 బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్ర పన్నుల్లో ఏపీకి 4.111% వాటా ప్రకారం రూ.32,237.68 కోట్లు రావాలి. తెలంగాణకు 2.133% వాటా లెక్కన రూ.16,726.58 కోట్లు ఇవ్వాలి. కానీ ఏప్రిల్, మేలో విడుదల చేసిన వాటాను పరిశీలిస్తే ఏపీకి రూ.22,711.68 కోట్లు, తెలంగాణకు రూ.11,784 కోట్లు మాత్రమే దక్కనున్నాయి. అంటే 12 నెలల్లో ఏపీకి రూ.9,526 కోట్లు, తెలంగాణకు రూ.4,942.58 కోట్ల ఆదాయం తగ్గనుంది.

» అన్ని రాష్ట్రాలకూ కలిపి రూ.7.84 లక్షల కోట్లు రావాల్సి ఉండగా అందులో రూ.2.31 లక్షల కోట్ల పన్ను ఆదాయం తగ్గనుంది.

» వాటాలో అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌కు రూ.8,255 కోట్లు వెళ్లనున్నాయి.

¤ ఎన్‌సీడీఈఎక్స్ నుంచి తొలి వ్యవసాయ ఫ్యూచర్స్ సూచీ

దేశంలో మొదటి వ్యవసాయ ఫ్యూచర్స్ సూచీని కమొడిటీ ఎక్స్ఛేంజ్ ఎన్‌సీడీఈఎక్స్ ప్రారంభించనుంది. ఎన్‌సీడీఈఎక్స్ అగ్రిడెక్స్‌గా వ్యవహరించే ఈ సూచీని మే 26 నుంచి అందుబాటులోకి తేనున్నట్లు ఎన్‌సీడీఈఎక్స్ పేర్కొంది.

» ఎన్‌సీడీఈఎక్స్‌లో అధిక లావాదేవీల పరిమాణంతో ట్రేడవుతున్న 10 వ్యవసాయ కమొడిటీలు అగ్రిడెక్స్‌లో ఉంటాయని వెల్లడించింది.

¤ పీఎస్‌బీలు ఇచ్చిన రుణాలు రూ.6.45 లక్షల కోట్లు

2020 మార్చి 1 నుంచి మే 15 మధ్య వివిధ రంగాల్లోని సంస్థలకు ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీలు) రూ.6.45 లక్షల కోట్ల రుణాలు మంజూరు చేశాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిరమలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయంతో పాటు సూక్ష్మ, మధ్య, చిన్న తరహా సంస్థలు (ఎంఎస్ఎమ్ఈ), కార్పొరేట్ రంగాలకు ఈ రుణాలు జారీ అయ్యాయి.

» మొత్తం 54.96 లక్షల ఖాతాలకు రూ.6.45 లక్షల కోట్ల రుణాలను పీఎస్‌బీలు మంజూరు చేసినట్లు వివరించారు.

¤ భారత వృద్ధి 5 శాతం తగ్గొచ్చు: గోల్డ్‌మన్ శాక్స్

కొవిడ్-19 ప్రభావంతో 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వాస్తవ జీడీపీ 5 శాతం క్షీణించవచ్చని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఇది భారత్ ఎదుర్కొన్న అన్ని 'మాంద్యాల'లో కల్లా చాలా పెద్దదని అభిప్రాయపడింది.

గోల్డ్‌మన్ శాక్స్ తెలిపిన మరిన్ని వివరాలు..

» ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన ఆర్థిక ఉద్దీపన పథకాల ప్రభావం తక్షణం ఆర్థిక వ్యవస్థపై కనిపించదని వివరించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఉద్దీపనల్లో ప్రభుత్వ వాస్తవ వ్యయం చాలా తక్కువగా ఉందని వివరించింది.

» ప్రభుత్వం ప్రకటించిన నిర్మాణాత్మక సంస్కరణలవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తక్షణం పుంజుకోకపోవచ్చు.. ఇవన్నీ మధ్యకాలానికి ఫలితాలను ఇచ్చేవే అని వెల్లడించింది.

» మూడో త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో జీడీపీ కొంత పుంజుకోవడానికి అవకాశం ఉంది. ఆ తర్వాత కూడా రికవరీ నెమ్మదిగానే ఉండొచ్చని తెలిపింది.

¤ ఎఫ్ఆర్‌బీఎం పరిమితి ఐదు శాతానికి పెంపు

రాష్ట్రాలు రుణాలు పొందడానికి ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) పరిమితి ఎంతో కీలకం. రాష్ట్రాల స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో అది గరిష్ఠంగా మూడు శాతంగా ఉండగా దానిని ఐదు శాతానికి పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. దీనివల్ల రాష్ట్రాలకు అదనంగా రూ. 4.28 లక్షల కోట్లు తీసుకునేందుకు వీలుకలుగుతుంది.

» జీఎస్‌డీపీ 3 శాతం ఉంటే రాష్ట్రాల నికర రుణ పరిమితి రూ .6.41 లక్షల కోటల్‌గా ఉంది.

» పారదర్శక, పటిష్ఠమైన ఆర్థిక నిర్వహణ కోసం 2003లో ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని రాష్ట్రాల ఆమోదంతో కేంద్రం తెచ్చింది. ఈ చట్టం ప్రకారం రాష్ట్రాలు ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును పూడ్చుకునేందుకు రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో మూడు శాతానికి మించి రుణాలు తీసుకోకూడదు.

¤ జియో ప్లాట్‌ఫామ్స్‌లో 1.34% వాటా కోనుగోలుచేసిన జనరల్ అట్లాంటిక్

రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) డిజిటల్ విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్‌లో.. అంతర్జాతీయ ఈక్విటీ సంస్థ జనరల్ అట్లాంటిక్ 1.34 శాతం వాటాను రూ.6,598.38 కోట్లతో కొనుగోలు చేసింది.

» దీంతో జియో ప్లాట్‌ఫామ్స్ ఈక్విటీ విలువ రూ.4.91 లక్షల కోట్లు, ఎంటర్‌ప్రైజ్ విలువ రూ.5.16 లక్షల కోట్లకు చేరింది. జియో ప్లాట్‌ఫామ్స్‌లోకి గత నాలుగు వారాల్లోనే సుమారు రూ.67,194.75 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

» ప్రముఖ టెక్నాలజీ సంస్థలు ఫేస్‌బుక్, సిల్వర్ లేక్ పార్ట్‌నర్స్, విస్టా ఈక్విటీ పార్ట్‌నర్స్, జనరల్ అట్లాంటిక్ జియోలో వాటాలు కొనుగోలు చేశాయి.. వీటి విలువ 14.8 శాతంగా ఉంది.

¤ భారత్ ఎగుమతులు ఏప్రిల్‌లో 60% తగ్గుదల

కరోనా వైరస్ నియంత్రణకు భారత్‌లో లాక్‌డౌన్ విధించడంతో వాణిజ్య లోటు నాలుగేళ్ల కనిష్ఠానికి చేరిందని వాణిజ్యశాఖ తెలిపింది.

» భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో దేశీయ ఎగుమతులు 60.28 శాతం తగ్గి 10.36 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.78,000 కోట్ల)కు పరిమితమయ్యాయి.

» దిగుమతులు సైతం 41.4 బిలియన్ డాలర్ల నుంచి 58.65 శాతం తగ్గి 17.12 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.28 లక్షల కోట్లు)కు చేరినట్లు తెలిపింది.

» భారత ఎగుమతులు 2020 మార్చిలో 34.57 శాతం తగ్గినట్లు పేర్కొంది.

¤ భారత్‌లో పెరిగిన విదేశీ మారక నిల్వలు

విదేశీ మారక (ఫారెక్స్) నిల్వలు మే 8తో ముగిసిన వారానికి 423.5 కోట్ల డాలర్ల మేర పెరిగి 48,531.3 కోట్ల డాలర్లకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది. అంత క్రితం వారం కూడా ఫారెక్స్ నిల్వలు 162.2 కోట్ల డాలర్ల మేర పెరిగి 48,107.8 కోట్ల డాలర్లకు చేరినట్లు పేర్కొంది.

¤ భారత్‌కు రూ.7,583 కోట్ల ప్రపంచ బ్యాంకు రుణం

కరోనా వైరస్ కారణంగా భారత్‌లో తీవ్రంగా నష్టపోయిన పేదలు, ఇతర వర్గాలను ఆదుకోవడానికి చేపడుతున్న కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు ఒక బిలియన్ డాలర్లు (రూ.7,583 కోట్లు) రుణంగా ఇవ్వనుంది. 2020 ఏప్రిల్‌లో ఆరోగ్య రంగానికి తక్షణ సహాయం కింద ఒక బిలియన్ డాలర్లు ఇచ్చింది. దీంతో కరోనా అత్యవసర స్పందన కింద రెండు బిలియన్ డాలర్లు (రూ.15,166 కోట్లు) రుణ సాయం చేసింది.

» ఈ రుణాన్ని 18.5 సంవత్సరాల వ్యవధిలో చెల్లించే అవకాశాన్ని కల్పించింది. అవసరమైతే గడువును మరో అయిదేళ్ల పాటు పెంచుననున్నట్లు తెలిపింది.

¤ దేశంలోని 21 రాష్ట్రాలకు రూ.97 వేల కోట్ల నష్టం: ఇండియా రేటింగ్స్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020-21) తొలి నెల అయిన ఏప్రిల్‌లో దేశంలోని 21 ప్రధాన రాష్ట్రాలకు దాదాపు రూ.97 వేల కోట్ల ఆదాయ నష్టం వాటిల్లినట్లు ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ అంచనా వేసింది.

» ఇందులో తెలంగాణకు రూ.5,393 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.5,102 కోట్లు నష్టం వాటిల్లి ఉండొచ్చని పేర్కొంది.

» కొవిడ్-19ను నియంత్రించడంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఖర్చు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నందున అవి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విశ్లేషించింది.

» దేశంలో మహారాష్ట్ర అత్యధికంగా ఒక నెలలో రూ.13,257 కోట్ల మేర ఆదాయం కోల్పోయినట్లు అంచనా వేసింది. ఆయా రాష్ట్రాల బడ్జెట్ అంచనాల ఆధారంగా ఈ నష్టాన్ని అంచనా వేసినట్లు వెల్లడించింది.

¤ భారత ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజానికి ఐఎస్‌బీ అధ్యయనం

కరోనాతో అతలాకుతలమైన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) 'జంప్‌స్టార్ట్‌ఇండియా' పేరుతో అధ్యయనాన్ని నిర్వహించనుంది.

» అధ్యాపకులు, విద్యార్థులు కలిసి, ఆయా రంగాల్లోని నిపుణుల సూచనలు క్రోడీకరించి, ఒక తుదిరూపం ఇస్తారని దీనికి నేతృత్వం వహిస్తున్న ఐఎస్‌బీ ప్రొఫెసర్ అశ్విన్ ఛాత్రె తెలిపారు.

» కరోనా తర్వాత ఏయే రంగాలపై అధిక ప్రభావం ఉండబోతోంది? వాటిని నిలబెట్టేందుకు ఏం చేయాలనే లక్ష్యంతో ఈ అధ్యయనం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆహారం-వ్యవసాయం, అసంఘటిత ఆర్థిక వ్యవస్థ, దశల వారీగా ఆర్థిక వ్యవస్థ బలోపేతం, రవాణా, ఆరోగ్యరంగం, మారుతున్న ఉద్యోగాలు, కార్యాలయాల తీరు లాంటి విభాగాల్లో ఈ అధ్యయనం సాగనుంది.

¤ దేశ ఆర్థిక స్వావలంబనకు ఆత్మ నిర్భర్ భారత్

లాక్‌డౌన్ కారణంగా కుదేలవుతున్న ఆర్థిక రంగాన్ని ఆదుకునేందుకు ఉద్దేశించిన ఉద్దీపన పథకానికి ''ఆత్మ నిర్భర్ భారత్'' (స్వయం సమృద్ధ భారత్) పేరుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేయనుంది. ఆర్థిక రంగం, మౌలిక వసతులు, మొత్తంగా వ్యవస్థ, క్రియాశీలమైన జనాభా, డిమాండు పెంపుదల అనే అయిదు అంశాలపై ఈ పథకాన్ని అమలుచేయనుంది.

» భారత ఆర్థిక రంగానికి ఊతమివ్వడానికి పర్ధాని నరేంద్ర మోదీ పరకటించిన రూ.20 లక్షల కోట్ల ప్యాకేజీని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కార్యాచరణలో పెట్టారు.

ఆయావ్యవస్థలకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన తోడ్పాటు వివరాలు..

» ఆర్థికమంత్రి రూ.5.94 లక్షల కోట్ల విలువైన ప్యాకేజీని ప్రకటించారు. ఈ పథకంలో మొత్తం 16 అంశాలు ఉండగా ఎంఎస్‌ఎంఈలకు సంబంధించి 6, పీఎఫ్ రూపంలో ఉద్యోగుల కోసం 2, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) కోసం 2, గుత్తేదారులు-భవన నిర్మాణదారుల కోసం 2, ఆదాయపు పన్ను విషయంలో 3 అంశాలు, డిస్కంల కోసం 1 అంశం ఉన్నాయి.

★ ఎమ్ఎస్ఎంఈల కోసం..

» వ్యాపార అవసరాలకు రూ.3 లక్షల కోట్ల పూచీకత్తు లేని రుణాలు. రుణాల చెల్లింపుపై 12 నెలల మారటోరియం.

» సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు రూ.20 కోట్ల సబ్ ఆర్డినేట్ రుణ సౌకర్యం.

» ఫండ్ ఆఫ్ ఫండ్ పేరిట 50 వేల కోట్లను ఎమ్ఎస్ఎంఈలకు అందజేయడం.

» ఎమ్ఎస్ఎంఈల నిర్వచనం మార్పు (తయారీ, సేవారంగాలకు ఒకే నిరవచనం ఇచ్చారు).

» రూ.200 కోట్ల కన్నా తక్కువ విలువ చేసే ప్రాజెక్టులకు విదేశీ టెండర్లు రద్దు.

» ఎమ్ఎస్ఎంఈలకు మరిన్ని సదుపాయాలు.

★ ఉద్యోగుల కోసం...

» వ్యాపార సంస్థలు, ఉద్యోగులకు మూడు నెలలు ఈపీఎఫ్ మద్దతు. ఇందుకు రూ.2500 కోట్లు కేటాయింపు.

» ఉద్యోగులు, యాజమాన్యాల ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ మూడు నెలల పాటు 12 నుంచి 10 శాతానికి తగ్గింపు. దీనికోసం రూ.6750 కోట్లు కేటాయింపు.

★ ద్రవ్య లభ్యత పెంపు కోసం...

» బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ), హెచ్‌సీ, ఎమ్ఎఫ్ఐలకు రూ.30వేల కోట్ల ద్రవ్య లభ్యత.

» ఎన్‌బీఎఫ్‌సీలకు రూ.45 వేల కోట్లతో 'క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ 2.0'.

» డిస్కంలలో 90వేల కోట్ల లిక్విడిటీని చొప్పించేందుకు చర్యలు.

» కాంట్రాక్టర్లకు ఉపశమన చర్యలు.

» రిజిస్ట్రేషన్లు పొడిగింపు, రెరా కింద చేపట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల పూర్తిచేసే గడువును పెంపు.

★ ఆదాయపు పన్ను చెల్లించేవారి కోసం...

» టీడీఎస్/టీసీఎస్ 25 శాతం తగ్గింపు.

» ప్రత్యక్ష పన్నులకు సంబంధించి కొన్ని మినహాయింపులు.

¤ భారత్‌లో కరోనా నివారణకు రూ.7,500 కోట్ల రుణం

భారత్‌లో కరోనావైరస్ వ్యాప్తి నివారణ కోసం బ్రిక్స్ దేశాలకు చెందిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) దేశానికి రూ.7,527.40 కోట్ల (బిలియన్ అమెరికన్ డాలర్లు) రుణాన్ని విడుదల చేసింది. ఏప్రిల్ 30న సమావేశమైన బ్యాంక్ డైరెక్టర్లు భారత్‌కు ఈ అత్యవసర రుణాన్ని మంజూరు చేయాలని నిర్ణయించారు.

¤ దేశ ఆర్థిక స్వావలంబనకు కేంద్రం 20 లక్షల కోట్ల ప్యాకేజీ

కొవిడ్-19 సంక్షోభంతో కుదేలైన భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రూ.20 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఇది భారత జీడీపీలో దాదాపు 10%తో సమానం. కరోనాను నియంత్రించడంతోపాటు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలన్నదే లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకటించిన గరీబ్ కల్యాణ్ యోజన తాజా ప్యాకేజీలో భాగంగానే ఉంటుందని తెలిపారు.

» కోట్ల మందికి జీవనోపాధి కల్పిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగానికి.. శ్రామికులు, రైతులతోపాటు దేశం కోసం కష్టపడే ప్రతిఒక్కరికీ ఈ ప్యాకేజీ ఉపయోగకరంగా ఉంటుందని మోదీ అన్నారు.

» కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే పలు దేశాలు భారీ ఆర్థిక ప్యాకేజీలను ప్రకటించాయి. జపాన్ తమ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)లో 21%తో సమానమైన ప్యాకేజీని, అమెరికా జీడీపీలో 13% విలువైన ప్యాకేజీని ప్రకటించాయి. ఆ తర్వాత అతి పెద్ద ప్యాకేజీ భారత్‌దేనని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు.

¤ మార్చిలో 16.7% క్షీణించిన భారత పారిశ్రామికోత్పత్తి

కరోనా వైరస్ కారణంగా భారత్‌లో 2020 మార్చి చివరివారంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా.. దేశ పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) 2019 మార్చితో పోలిస్తే, 16.7 శాతం క్షీణించిందని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) తెలిపింది. తయారీ, విద్యుత్తు రంగాలు డీలా పడటమే ఇందుకు కారణమని పేర్కొంది.

» 2012 ఏప్రిల్ తర్వాత ఇప్పుడే పారిశ్రామికోత్పత్తి ఇంత ఘోరంగా పడిపోయినట్లు ఎన్ఎస్ఓ తెలిపింది. తయారీ రంగ ఉత్పత్తి 2019 మార్చిలో 3.1 శాతం వృద్ధి చెందగా.. 2020లో -20.6 శాతానికి దిగజారింది. విద్యుదుత్పత్తి కూడా 2.2 శాతం నుంచి -6.8 శాతానికి పడిపోయినట్లు చెప్పింది.

¤ భారత్ ద్రవ్యలోటు 5.8 శాతం: బ్యాంక్ ఆఫ్ అమెరికా

2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత్ రుణ సమీకరణ పరిమితిని రూ.4.2 లక్షల కోట్ల మేర పెంచుకున్న నేపథ్యంలో 2020లో ద్రవ్యలోటు జీడీపీలో 5.8 శాతానికి చేరుకోవచ్చని బ్యాంక్ ఆఫ్ అమెరికా (బీఓఏ) అంచనా వేసింది.

» 2020-21 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు అంచనాను బీఓఏ 0.5 శాతానికి సవరించింది. గతంలో వృద్ధి రేటును 1.5 శాతంగా అంచనా వేసింది.

¤ 2019లో భారత్ ఔషధ ఎగుమతులు రూ.లక్షన్నర కోట్లు

2019-20 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 20.58 బిలియన్ డాలర్ల (రూ.1.54 లక్షల కోట్ల) ఔషధ ఎగుమతులు నమోదు చేసినట్లు ఫార్మాగ్జిల్ (ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) వెల్లడించింది.

» 2019-20లో నిర్దేశించుకున్న 22 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.65 లక్షల కోట్ల) ఎగుమతుల లక్ష్యాన్ని చేరలేకపోయినట్లు తెలిపింది.

» 2018-19లో భారత్ 19.13 బిలియన్ డాలర్ల ఔషధ ఎగుమతులు చేసింది.

¤ జియోలో 2.32% వాటా కొనుగోలు చేయనున్న విస్టా ఈక్విటీ

జియో ప్లాట్‌ఫామ్స్‌లో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ విస్టా ఈక్విటీ పార్ట్‌నర్స్ 2.32 శాతం వాటాను రూ.11,367 కోట్లకు కొనుగోలు చేయనుననట్లు ఆర్ఐఎల్ పరకటించింది.

» గడిచిన రెండు వారాల్లో జియో ప్లాట్‌ఫామ్స్‌కి ఇది మూడో వాటా విక్రయ ఒప్పందం.

» జియోలో 9.99 శాతం వాటా కోసం ఫేస్‌బుక్ రూ.43,574 కోట్ల పెట్టుబడులు పెట్టింది.

» టెక్నాలజీ ఇన్వెస్టర్ అయిన సిల్వర్ లేక్ జియోలో రూ.5,665.75 కోట్లకు 1.15 శాతం వాటాను చేజిక్కించుకుంది.

» ఈ మూడు ఒప్పందాల ద్వారా జియో ప్లాట్‌ఫామ్స్‌లో 13.46 శాతం వాటాను ఆర్ఐఎల్ విక్రయించగా.. రూ.60,596.37 కోట్లును సమకూర్చుకుంది.

¤ భారత పర్యాటక రంగానికి రూ.10 లక్షల కోట్ల నష్టం: ఫెయిత్

కరోనా వైరస్ కారణంగా దేశీయంగా, అంతర్జాతీయంగా పర్యాటక సేవలు నిలిచిపోవడంతో.. దేశీయ పర్యాటక రంగానికి రూ.10 లక్ష కోట్ల మేర నష్టం వాటిల్లే అవకాశం ఉందని భారత పర్యాటకం, ఆతిథ్య సంఘాల సమాఖ్య (ఫెయిత్) అంచనా వేసింది.

» గతంలో రూ.5 లక్షల కోట్ల నష్టాన్ని అంచనా వేయగా.. ఇప్పుడు ఆ అంచనా విలువను రెట్టింపు చేసినట్లు తెలిపింది.

¤ మొదటి త్రైమాసికంలో భారత్ జీడీపీ 20% క్షీణత: ఇక్రా

కరోనా వైరస్ కారణంగా దేశంలో పరిస్తుతం ఉన్న లాక్‌డౌన్ కారణంగా.. భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2020-21 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 16 నుంచి 20 శాతం క్షీణత (మైనస్)లోకి దిగజారే అవకాశం ఉందని దేశీయ రేటింగ్ ఏజెన్సీ- ఇక్రా అంచనావేసింది.

» 2020 ఏప్రిల్-2021 మార్చి ఆర్థిక సంవత్సరంలో 2 శాతం వరకూ క్షీణత నమోదవవచ్చని పేర్కొంది. గతంలో ఈ క్షీణత ఒకశాతంగా ఉండొచ్చని ఇక్రా అంచనా వేసింది.

¤ జియోలో రూ.5,655 కోట్ల పెట్టుబడులు పెట్టిన సిలవర్ లేక్

ప్రముఖ టెక్ ఇన్వెస్టర్ సిల్వర్ లేక్ జియోలో రూ.5,655.75 కోట్లతో 1.15 శాతం వాటా కొనుగోలుకు చేయనున్నట్లు రిలయన్స్ ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం పూర్తయినట్లు తెలిపింది.

¤ 2021లో భారత్ ఆర్థిక వృద్ధి 1.8 శాతం: క్రిసిల్ రేటింగ్స్

కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు దేశవ్యాప్తంగా అమలవుతున్న లాక్‌డౌన్ వల్ల 2021 ఆర్థిక సంవత్సరానికి భారత్ వృద్ధి రేటు 1.8 శాతానికే పరిమితమవుతుందని క్రిసిల్ రేటింగ్స్ సంస్థ అంచనా వేసింది. గతంలో ఇది 3.5 శాతంగా ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది జీడీపీ వృద్ధి సున్నాగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

క్రిసిల్ రేటింగ్స్ పేర్కొన్న మరిన్ని విషయాలు..

» ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకునేందుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో రూ.3.5 లక్షల కోట్ల సాయం అవసరమని క్రిసిల్ రేటింగ్స్ అభిప్రాయపడింది.

» ప్రపంచంలోని అగ్ర దేశాలు సైతం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటాయని స్పష్టం చేసింది.

» 2022 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 7 శాతానికి పైగా వృద్ధి సాధించే అవకాశముందని తెలిపింది.

# 5.నియామకాలు

¤ హెచ్ఎస్బీసీ హెడ్ ఆఫ్ స్ట్రాటజీగా భారత సంతతి వ్యక్తి

హెచ్ఎస్బీసీ గ్రూప్ హెడ్ ఆఫ్ స్ట్రాటజీ (వ్యూహ నిపుణుడు)గా భారత సంతతి వయక్తి చిరా బారువా నియమితులయ్యారు. కరోనా మహమ్మారి కారణంగా ఏరపడిన పరిస్థితులను తట్టుకొని బ్యాంక్‌ను వృద్ధి బాట పట్టించేందుకు ఈయన సలహాలు, సూచనలు చేస్తారు.

» వచ్చే 5-10 ఏళ్లలో ఏ దేశాల్లో, ఏఏ ప్రాంతాల్లో హెచ్ఎస్బీసీ దృష్టి పెట్టాలో బారువా మదింపు చేయనున్నారు.

» బారువా ఇంతకు ముందు మెకిన్సే అండ్ కోలో పార్ట్‌నర్‌గా, అలయన్స్-బెర్న్‌స్టీన్‌లో విశ్లేషకుడిగా పనిచేశారు.

¤ కృష్ణా బోర్డు ఛైర్మన్‌గా పరమేశం

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా ఎ.పరమేశాన్ని నియమిస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈయన బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

¤ ఐఐఎఫ్‌సీఎల్ ఎండీగా పి.ఆర్.జైశంకర్ బాధ్యతల స్వీకరణ

ప్రభుత్వ రంగానికి చెందిన ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ (ఐఐఎఫ్‌సీఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా పి.ఆర్.జైశంకర్ బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

» అంతకుముందు నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా జైశంకర్ పనిచేశారు.

¤ విప్రో సీఈవోగా థియర్రీ డెలాపోర్ట్

టెక్ దిగ్గజం విప్రో కొత్త సీఈవో, ఎండీగా క్యాప్‌జెమినీకి చెందిన టాప్ ఎగ్జిక్యూటివ్ థియర్రీ డెలాపోర్ట్‌ను నియమించింది. జులై 6 ఆయన విధుల్లో చేరనున్నారు.

» ప్రస్తుత సీఈవో, ఎండీ అబిదాలీ నీముచ్‌వాలా జూన్ 1న పదవి నుంచి వైదొలగనున్నారు. ఆ తర్వాత రషీద్ ప్రేమ్‌జీ జులై 5 వరకు కంపెనీ రోజువారీ కార్యకలాపాలను చూడనున్నారు.

» థియర్రీ క్యాప్‌జెమినీలో చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన ఆ కంపెనీలో దాదాపు 25ఏళ్ల పాటు వివిధ హోదాల్లో బాధ్యతలను నిర్వహించారు.

¤ ఎన్‌డీబీ అధ్యక్షుడిగా ట్రాయ్జో

బ్రిక్స్ దేశాలకు చెందిన న్యూ డెవలెప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) అధ్యక్షుడిగా బ్రెజిల్ ఆర్థిక మంత్రి మార్కోస్ ప్రాడో ట్రాయ్జో నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా భారత్‌కు చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన అనిల్ కిషోరా ఎంపికయ్యారు.

» బ్రిక్స్ దేశాల బ్యాంకు అధ్యక్షుడిగా ఇంతవరకు భారత్‌కు చెందిన కేవీ కామత్ సేవలందించారు.

» బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌత్ఆఫ్రికా దేశాలు కలిసి బ్రిక్స్‌గా ఏర్పడి ఎన్‌డీబీని 2015లో 100 బిలియన్ డాలర్ల క్యాపిటల్‌తో ఏర్పాటుచేశాయి.

» బ్రిక్స్ దేశాల్లో మౌలిక సదుపాయాలు, సుస్థిర అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు కావాల్సిన వనరులను సమీకరించుకొనేందుకు ఈ బ్యాంకును నెలకొల్పారు. చైనాలోని షాంఘై ప్రధాన కేంద్రంగా బ్రిక్స్ బ్యాంక్ కార్యకలాపాలు జరుగుతున్నాయి.

¤ ఎన్ఎఫ్‌డీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా సువర్ణ

జాతీయ మత్స్య అభివృద్ధి మండలి (నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్) చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా సి.సువర్ణ నియమితులయ్యారు. ఆమె తెలంగాణ కేడర్‌కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారిణి. ఈమె డిప్యుటేషన్ మీద మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

¤ నాబార్డు ఛైర్మన్‌గా చింతల గోవిందరాజులు

నాబార్డు ఛైర్మన్‌గా చింతల గోవింద రాజులును నియమిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన నాబార్డు సీజీఎంగా ఉన్నారు.

» గోవింద రాజులు 2022 జులై 31 వరకు ఈ పదవిలో కొనసాగుతారు.

» నాబార్డు సీజీఎంగా ఉన్న పీవీఎస్ సూర్యకుమార్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

¤ ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యనిర్వాహక మండలి ఛైర్మన్‌గా హర్షవర్ధన్

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కార్యనిర్వాహక బోర్డు ఛైర్మన్‌గా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ఎన్నికయ్యారు. మే 22 నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు.

» ఈ బోర్డులోకి భారత్‌ను మూడేళ్ల పదవీకాలంతో ఎన్నుకోవాలని ఆగ్నేయాసియా సభ్య దేశాలు 2019లో తీర్మానించుకున్నాయి. ఛైర్మన్ పదవిని మాత్రం ఏడాదికొక ప్రాంతీయ కూటమి దేశానికి ఇవ్వాలని నిర్ణయించాయి. దీని ప్రకారం హర్షవర్ధన్ తొలి ఏడాది కాలం బోర్డు ఛైర్మన్‌గా ఉంటారు. తర్వాత రెండేళ్లు సభ్యుడిగా కొనసాగుతారు.

» 2016లో అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి జె.పి.నడ్డా ఈ బోర్డు ఛైర్మన్ పదవిని నిర్వహించారు.

» ప్రపంచ ఆరోగ్య సభ (డబ్ల్యూహెచ్ఏ) నిర్ణయాలను అమలు చేయించే పనిని బోర్డు చూస్తుంది.

¤ వరల్డ్ హెల్త్ అసెంబ్లీ అధ్యక్షురాలిగా కెవా బెయిన్

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అనుబంధ సంస్థ వరల్డ్ హెల్త్ అసెంబ్లీ అధ్యక్షురాలిగా కెవా బెయిన్ ఎన్నికయ్యారు. ఆమె బహమాస్ దేశానికి చెందిన వారు. ఆమె ప్రస్తుతం బహమాస్ దేశం శాశ్వత ప్రతినిధిగా ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఉన్నారు.

» డబ్ల్యూహెచ్‌వో తీసుకొనే అన్ని ప్రధాన నిర్ణయాలు వరల్డ్ హెల్త్ అసెంబ్లీలోనే తీసుకొంటారు.

¤ యూపీఎస్సీ కార్యదర్శిగా వసుధా మిశ్ర

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా 1987 తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారిణి వసుధా మిశ్రను నియమిస్తూ కేంద్ర నియామక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె కేంద్ర వ్యవసాయం, సహకారం, రైతు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్నారు.

» సీబీఎస్ఈ బోర్డు ఛైర్మన్‌గా 1990 ఒడిశా కేడర్ ఐఏఎస్ అధికారి మనోజ్ అహూజా నియమితులయ్యారు.

¤ కేసీపీ లిమిటెడ్ సీఎండీగా వీఎల్ ఇందిరా దత్

కేసీపీ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు (సీఎండీ)గా వీఎల్ ఇందిరా దత్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకూ ఆమె కేసీపీ బోర్డు డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ సంస్థ పంచదార, సిమెంటు, విద్యుత్తు విభాగాల్లో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది.

¤ పార్లమెంటు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ సభ్యురాలిగా మాధవి

పార్లమెంటు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ (2020-21) సభ్యురాలిగా వైకాపా ఎంపీ గొడ్డేటి మాధవి ఎన్నికైనట్లు లోక్‌సభ సచివాలయం బులెటిన్ విడుదల చేసింది.

» మే 1, 2020 నుంచి ఏప్రిల్ 30, 2021 వరకు ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపింది. కమిటీ అధ్యక్షుడిగా కిరీట్ ప్రేమ్‌జీ భాయ్ సోలంకిని సభాపతి ఓం బిర్లా నియమించినట్లు వెల్లడించింది.

¤ ఫ్లిప్‌కార్ట్ కామర్స్ సీఎఫ్ఓగా శ్రీరామ్ వెంకటరామన్

ఫ్లిప్‌కార్ట్ కామర్స్ (ఫ్లిప్‌కార్ట్, మింత్రా) ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్ఓ)గా శ్రీరామ్ వెంకటరామన్ నియమితులయ్యారు.

» ప్రస్తుతం సంస్థ సీఎఫ్ఓగా ఉన్న ఎమిలీ మెక్‌నీల్ స్థానంలో శ్రీరామ్‌ను నియమించారు.

¤ పార్లమెంటు ప్రభుత్వరంగ సంస్థల కమిటీలో.. ముగ్గురు తెలుగు ఎంపీలు

పార్లమెంటు ప్రభుత్వరంగ సంస్థల కమిటీ 2020-21ని పునర్నియమిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం వెల్లడించింది.

» ఈ కమిటీలో తెలుగురాష్ట్రాల నుంచి ముగ్గురు ఎంపీలు నియమితులయ్యారు. వీరిలో వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు, తెదేపా ఎంపీ రామ్మోహన్‌నాయుడు, తెరాస ఎంపీ (రాజ్యసభ) సంతోష్‌కుమార్ ఉన్నారు.

» కమిటీకి భాజపా ఎంపీ మీనాక్షి లేఖిని ఛైర్మన్‌గా నియమించినట్లు తెలిపింది.

¤ పార్లమెంట్ పీఏసీ ఛైర్‌పర్సన్‌గా అధిర్ రంజన్ చౌదురి

పార్లమెంట్ ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) ఛైర్మన్‌గా కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌదురి నియమితులయ్యారు.

» ఛైర్మన్ సహా లోక్‌సభ, రాజ్యసభ నుంచి 22 మందిని సభ్యులుగా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు.

» ఈ కమిటీ కాలపరిమితి 2020 మే 1 నుంచి 2021 ఏప్రిల్ 30 వరకు ఉంటుందని వెల్లడించారు.

¤ సీఐఎంఎస్ఎంఈ గ్లోబల్ ప్రెసిడెంట్‌గా యామినీశర్మ

భారత సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సమాఖ్య (సీఐఎంఎస్ఎంఈ) గౌరవ (ఆనరరీ) గ్లోబల్ ప్రెసిడెంట్‌గా సాదినేని యామినీశర్మ నియమితులయ్యారు. ఈ మేరకు సీఐఎంఎస్ఎంఈ నియామక లేఖను యామినీశర్మకు పంపింది.

¤ మిధాని సీఎండీగా సంజయ్ కుమార్ ఝా

మిధాని సీఎండీగా డాక్టర్ సంజయ్ కుమార్ ఝా విధుల్లో చేరారు. 2016లో ఉత్పత్తి, మార్కెటింగ్ డైరెక్టర్‌గా ఆయన మిధానీలో చేరారు. అంతకుముందు ఎన్ఎఫ్‌సీలో పనిచేశారు.

¤ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా తరుణ్ బజాజ్

ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా తరుణ్ బజాజ్ బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు ఆ పదవిలో ఉన్న చక్రవర్తి స్థానంలో ఆయన నియమితులయ్యారు.

» గతంలో తరుణ్ బజాజ్ ప్రధానమంత్రి కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు.

» ఆయన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి.

# 6.అవార్డులు

¤ ప్రవాసభారతీయుడికి ప్రతిష్ఠాత్మక అవార్డు

భారతీయ అమెరికన్ రాజీవ్‌జోషికి 'ఈ ఏడాది మేటి ఆవిష్కర్త (ఇన్వెంటర్ ఆఫ్ ది ఇయర్)' అవార్డు దక్కింది. న్యూయార్క్ ఇంటలెక్చువల్ పాపర్టీ లా అసోసియేషన్ ఈ పురస్కారాన్ని పరదానం చేసింది. కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను మెరుగుపరిచి, ఎలక్ట్రానిక్ పరిశ్రమ అభివృద్ధికి దోహదపడినందుకు గాను ఆయనుకు ఈ అవార్డు లభించింది.

» ఆయన ఐఐటీ(ముంబయి) పూర్వవిద్యార్థి. మసాచుసెట్స్ టెక్నాలజీ వర్సిటీ నుంచి ఎంఎస్ డిగ్రీ పూర్తి చేశారు.

» పరస్తుతం రాజీవ్ న్యూయార్క్‌లోని ఐబీఎం థామ్సన్ వాట్సన్ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్, మెమరీ చిప్స్ తదితర 250కి పైగా ఆవిష్కరణలకు పేటెంట్లు పొందారు.

¤ భారతీయ ఫొటోగ్రాఫరలకు పులిటజర్ పురస్కారాలు

జమ్మూకశ్మీర్‌కు చెందిన ముగ్గురు ఫొటోగ్రాఫర్స్- యాసిన్ దార్, ముక్తార్ ఖాన్, చన్నీ ఆనంద్‌లకు ప్రతిష్టాత్మక పులిట్జర్ బహుమతి లభించింది.

» 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ను రద్దు చేసినప్పుడు.. అకకడి వాసతవ పరిస్థితులను చెప్పేలా నిరసరకారులు, భద్రతా దళాలకు సంబంధించిన ఫొటోలను ప్రపంచానికి చూపారు.

» ఈ నేపథ్యంలోనే వీరు పులిట్జర్ ఫీచర్ ఫోటోగ్రఫీ అవార్డును అందుకున్నారు.

# ౭.వార్తల్లో వ్యక్తులు

¤ జేఎన్‌టీయూహెచ్ విద్యార్థికి గ్లోబల్ స్వీడ్ పురస్కారం

జేఎన్‌టీయూహెచ్ విద్యార్థి రాహుల్‌రెడ్డి కటికిరెడ్డి స్వీడన్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్లోబల్ స్వీడ్ పురస్కారానికి ఎంపికయ్యాడు. ఆయన కడప జిల్లా పులివెందుల వాసి. ప్రస్తుతం రాహుల్ జేఎన్‌టీయూహెచ్-బ్లెకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్త ఒప్పందం ద్వారా అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు చదువుతున్నాడు.

» రాహుల్‌రెడ్డి స్వీడన్‌లోని బ్లెకింగ్ వర్సిటీలో చివరి సంవత్సరం సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు. చదువులో ప్రతిభ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఆవిష్కరణలపై వినూత్న ఆలోచనలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని స్వీడన్ విదేశీ వ్యవహారాల శాఖ ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

¤ భారత మహిళా మేజర్‌కు అంతర్జాతీయ అవార్డు

భారత ఆర్మీకి చెందిన మేజర్ సుమన్ గవానీ ప్రఖ్యాత '౨౦౧౯ ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడవకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు'కు ఎంపికయ్యారు. లైంగిక హింసకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి చేపట్టిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు ఆమెను ఈ అవార్డు దక్కింది. బ్రెజిల్ కమాండర్ కార్లా మోంటెయిరో డే కాస్ట్రో అజారోతో కలిసి గవానీ ఈ అవార్డు అందుకున్నారు.

» సుమన్ శక్తిమంతమైన ఆదర్శ మహిళగా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ప్రశంసించారు.

» మేజర్ సుమన్ గవానీ భారతీయ సైన్యంలో ఆర్మీ సిగ్నల్ కార్ప్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా, ఆమె దక్షిణ సూడాన్‌లో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలకురాలిగా నియమితులయ్యారు. ఘర్షణల నేపథ్యంలో తలెత్తే లైంగిక హింసను అరికట్టేందుకు సుమన్ ఇప్పటి వరకూ ౨౩౦ మందికి పైగా సైనిక పరిశీలకులకు, దక్షిణ సూడాన్ భద్రతా దళాలకు శిక్షణ ఇచ్చారు.

¤ నాబార్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గోవిందరాజులు

జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) నూతన ఛైర్మన్‌గా చింతల గోవిందరాజులు పదవీబాధ్యతలు చేపట్టారు. ఇటీవల వరకు ఈ పదవిలో ఉన్న హెచ్‌కే భన్వాలా పదవీ కాలం పూర్తికావడంతో ఆ స్థానంలో ఆయన నియమితులయ్యారు.

» బెంగళూరు కేంద్రంగా ఉన్న నాబార్డు సబ్సిడరీ సంస్థ- నాబార్డు ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు మేనేజింగ్ డైరెక్టరు(ఎండీ)గా కూడా గోవిందరాజులు వ్యవహరించారు.

¤ బత్తాయి సాగులో కడప రైతుకు ప్రపంచ ఖ్యాతి

బత్తాయి సాగులో ప్రపంచ స్థాయి ద్వితీయ బహుమతిని కడప జిల్లా గంగాదేవిపల్లికి చెందిన రైతు బ్రహ్మంరెడ్డి సాధించారు. ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన ప్రపంచ సిట్రస్ ఫెస్టివల్‌లో ఆయనకు ఈ ఘనత దక్కింది.

¤ న్యూయార్క్ సలహా సంఘంలో ఇద్దరు ప్రవాస భారతీయులు

కరోనా కారణంగా నష్టపోయిన న్యూయార్క్ రాష్ట్ర ఆర్థిక రంగాన్ని పునరుద్ధరించడానికి ఏర్పాటుచేసిన సంఘంలో ఇద్దరు భారతీయ-అమెరికన్లకు చోటు దక్కింది. పులిట్జర్ అవార్డు గ్రహీత, వైద్యుడు సిద్ ముఖర్జీ, విద్యావేత్త సతీశ్ త్రిపాఠీ నియమితులయ్యారు.

¤ అత్యధికంగా ఆర్జిస్తున్న మహిళా అథ్లెట్‌గా ఒసాకా

ప్రపంచంలో అత్యధికంగా ఆర్జిస్తున్న మహిళా అథ్లెట్‌గా జపాన్ టెన్నిస్ క్రీడాకారిణి నవోమి ఒసాకా నిలిచింది. గత పన్నెండు నెలల సంపాదన ఆధారంగా ఫోర్బ్స్ మ్యాగజీన్ ప్రకటించిన జాబితాలో రూ.284.15 కోట్లతో (37.4 మిలియన్ డాలర్లు) అగ్రస్థానాన్ని సంపాదించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్జించే తొలి 100 మందిలో 29వ స్థానంలో ఉంది.

» నాలుగేళ్లుగా మొదటిస్థానంలో కొనసాగుతున్న సెరెనా విలియమ్స్‌ను వెనక్కినెట్టి తొలిసారి ఒసాకా ఆ స్థానానికి చేరింది. ఎండార్స్‌మెంట్లు, ప్రైజ్‌మనీ రూపంలో సెరెనా కంటే ఒసాకా రూ.10.64 కోట్లు (1.4 మిలియన్ డాలర్లు) ఎక్కువగా సంపాదించింది.

» ఒసాకా ఇప్పటివరకు రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుపొందింది.

¤ డబ్ల్యూహెచ్‌వో కార్యనిర్వాహక బోర్డు ఛైర్మన్‌గా హర్షవర్ధన్ బాధ్యతల స్వీకరణ

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కార్యనిర్వాహక మండలి ఛైర్మన్‌గా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏడాది పాటు ఈ పదవిలో కొనసాగుతారు.

¤ వరంగల్ నిట్ ఆచార్యుడికి కరోనాపై పరిశోధన ప్రాజెక్టు

కొవిడ్-19 వైరస్‌పై అధ్యయనానికి కేంద్ర బయోటెక్నాలజీ విభాగం నుంచి రూ.2 కోట్ల పరిశోధనా ప్రాజెక్టు వరంగల్ నిట్ ఆచార్యుడికి లభించింది. ఈ ప్రాజెక్టులో ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా హరియాణాలోని టీహెచ్ఎస్‌టీఐ సంస్థకు చెందిన డాక్టర్ గిరీశ్, కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా వరంగల్ ఎన్ఐటీ బయోటెక్నాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెరుగు శ్యాం వ్యవహరించనున్నారు.

» 'కరోనా వైరస్ స్థితిగతి ప్రస్తుతం- భవిష్యత్తు' అనే అంశంపై ఎన్ఐఏబీ, టీహెచ్ఎస్టీఐ సంస్థలతో కలిసి పరిశోధన చేయనున్నట్లు డాక్టర్ శ్యాం తెలిపారు.

¤ తైవాన్ అధ్యక్షురాలిగా పరమాణ స్వీకారం చేసిన త్సాయి ఇంగ్- వెన్

తైవాన్ అధ్యక్షురాలిగా రెండోసారి డాక్టర్ త్సాయి ఇంగ్- వెన్ పరమాణ స్వీకారం చేశారు. ఆమె అధ్యక్షురాలిగా 2020 జనవరిలో ఎన్నికయ్యారు.

» ఆమె డెమొక్రాటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

» 2016లో మొదటిసారి త్సాయి ఇంగ్- వెన్ తైవాన్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.

¤ భారత్‌నుంచి యూట్యూబ్ క్రియేటర్స్ ఫర్ చేంజ్ అంబాసిడర్‌గా సెజల్ కుమార్

భారత దేశం తరఫున 2020 సంవత్సరానికి యూట్యూబ్ క్రియేటర్స్ ఫర్ చేంజ్ అంబాసిడర్‌గా సెజల్ కుమార్ ఎన్నికైంది. పరపంచవ్యాప్తంగా సామాజిక సమస్యలపై పోరాడేందుకు ఆయా దేశాల నుంచి స్ఫూర్తిదాయక యూట్యూబర్లను ఏటా యూట్యూబ్ ఎంపిక చేస్తోంది.

» ప్రపంచ వ్యాప్తంగా బాలికల విద్యను ప్రోత్సహించే ప్రాజెక్టులో భాగంగా సెజల్ కుమార్ అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా భార్య మిషెల్లీతో కలిసి పని చేయనుంది.

¤ సాఫ్ట్‌బ్యాంక్ బోర్డు డైరెక్టర్ పదవికి జాక్ మా రాజీనామా

సాఫ్ట్‌బ్యాంక్ బోర్డు డైరెక్టర్ పదవికి జాక్ మా రాజీనామా చేయనుననట్లు సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ ప్రకటించింది. ఆయన 2007 లో సాఫ్ట్‌బ్యాంక్ బోర్డులో చేరారు.

» జాక్ మా అలీబాబా సంస్థ సహ వ్యవస్థాపకుడు. ఆయన సెప్టెంబర్ 2018లో, అలీబాబా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పదవి నుంచి వైదొలిగి.. జాక్ మా ఫౌండేషన్‌ను ప్రారంభించారు.

¤ తెలుగు బాలికను అభినందించిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదేళ్ల తెలుగు బాలిక శ్రావ్య అన్నపరెడ్డిని అభినందించారు. అమెరికాలో కొవిడ్-19 వ్యాప్తిని నివారించేందుకు పనిచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది, నర్సులకు మదధతుగా సహచర విద్యార్థినుల బృందంతో కలిసి కుకీస్‌ను అందజేశారు. శ్వేతసౌధంలో నిరవహించిన కారయకరమంలో ట్రంప్ శ్రావ్యకు పరశంసాపత్రం అందజేసి అభినందించారు.

» ఆమెతో పాటు లైలా ఖాన్, లారెన్ మాట్నీ అనే మరో ఇద్దరు బాలికలను కూడా ట్రంప్ సత్కరించారు.

¤ బ్రిటన్ సంపన్నుల జాబితాలో హిందుజా సోదరులకు రెండో స్థానం

'ది సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2020' పరిచురించిన బ్రిటన్ సంపన్నుల జాబితాలో భారత సంతతికి చెందిన హిందుజా, రూబెన్ సోదరులు సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. వీరి సంపద చెరో 1600 కోట్ల పౌండ్లు (సుమారు రూ.1.47 లక్షల కోట్లు).

» బ్రిటన్ వ్యాపారవేత్త జేమ్స్ డైసన్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన సంపద 1620 పౌండ్లు.

» హిందుజా గ్రూప్ కంపెనీలను నడిపే శ్రీచంద్, గోపిచంద్ హిందుజా సోదరులు 2019లో అగ్రస్థానంలో ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే వీరు 600 కోట్ల పౌండ్ల (రూ.55,000 కోట్లకు పైగా) సంపద కోల్పోయారు.

» ముంబయిలో జన్మించిన డేవిడ్, సైమన్ రూబెన్ సోదరులు 2019లో రెండో స్థానంలో ఉన్నారు. పరిస్తుతం వారు 266 కోట్ల పౌండ్ల (సుమారు రూ.24,500 కోట్లు) సంపద పోగొట్టుకున్నప్పటికీ.. అదే స్థానంలో కొనసాగుతున్నారు.

» అనిల్ అగర్వాల్ 850 కోట్ల పౌండ్ల (రూ.78,000 కోట్లకు పైగా) సంపదతో 15వ స్థానంలో నిలవగా.. లక్ష్మీ మిత్తల్ 678 కోట్ల పౌండ్ల (రూ.62,000 కోట్లకు పైగా) సంసదతో 19వ స్థానంలో ఉన్నారు.

¤ డబ్ల్యూటీఓ అధిపతి రాజీనామా

ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ) డైరెక్టర్ జనరల్ రాబర్ట్ అజెవెడో తన పదవికి రాజీనామా చేశారు. నాలుగేళ్ల పదవీ కాలం 2021 సెప్టెంబరు వరకు ఉన్నప్పటికీ.. ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. రాబర్ట్ రాజీనామా 2020 ఆగస్టు 31 నుంచి అమల్లోకి రానుంది.

¤ కరోనాను గెలిచిన 113 ఏళ్ల వృద్ధురాలు

స్పెయిన్‌కు చెందిన 113 ఏళ్ల మరియా బ్రన్యాస్ అనే వృద్ధురాలు కరోనావైరస్ నుంచి కోలుకున్నారు. మహమ్మారి నుంచి బయటపడిన వారిలో ఈమె ప్రపంచంలోనే అతి పెద్ద వయస్కురాలు.

» 1918-19లో ఆమెకు స్పానిష్ ఫ్లూ సోకినా దాన్ని సైతం జయించారు. స్పెయిన్‌కు చెందిన వృద్ధాప్య పరిశోధన సంస్థ ఆమెను దేశంలోకెల్లా పెద్ద వయస్కురాలిగా గుర్తించింది.

¤ సానియాకు ఫెడ్ కప్ అవార్డు

భారత టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా ప్రతిష్టాత్మక ఫెడ్ కప్ హార్ట్ అవార్డు గెలుచుకుంది. ఈ అవార్డు నెగ్గిన భారత తొలి క్రీడాకారిణిగా ఘనత సాధించింది. దీని ద్వారా ఆమె 2000 అమెరికన్ డాలర్లు (సుమారు రూ.1.50 లక్షలు) నగదు బహుమతి పొందింది.

» మే 1 నుంచి వారం రోజుల పాటు జరిగిన ఆన్‌లైన్ ఓటింగ్‌లో 16,985 మంది పాల్గొన్నారు. 10,000 పైచిలుకు ఓట్ల (60 శాతానికి పైగా)తో ఆసియా-ఓసియానియా జోన్ నుంచి సానియా విజేతగా నిలిచింది.

» ఫెడ్ కప్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ సత్తాచాటే క్రీడాకారిణులకు గుర్తింపుగా అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) 2009 నుంచి ఫెడ్ కప్ హార్ట్ అవార్డును ఇవ్వడం ప్రారంభించింది.

¤ గూగుల్ క్లౌడ్ ఇండియా ఇంజనీరింగ్ వీపీగా అనిల్ భన్సాలీ

ఇండియన్ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్ (వీపీ)గా అనిల్ భన్సాలీని నియమించినట్లు గూగుల్ క్లౌడ్ కంపెనీ ప్రకటించింది. ఆయన దేశంలోని గూగుల్ క్లౌడ్ కోసం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను సమన్వయం చేస్తారని తెలిపింది.

» అనిల్ గతంలో మైక్రోసాఫ్ట్‌లో అజ్యూర్ క్లౌడ్ డివిజన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఇండియా రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ టీమ్ లీడర్‌గా పనిచేశారు.

¤ న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టు జడ్జిగా సరిత కోమటిరెడ్డి

'అమెరికా డిస్ట్రిక్ట్ కోర్ట్ ఫర్ ది ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్'కు ప్రముఖ మహిళా న్యాయవాది సరిత కోమటిరెడ్డిని జడ్జిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేశారు.

» ప్రస్తుతం ఆమె న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ అటార్నీ కార్యాలయంలో జనరల్ క్రైమ్స్ విభాగం డిప్యూటీ చీఫ్‌గా ఉన్నారు.

» సరిత 2018 జూన్ నుంచి 2019 జనవరి వరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, నగదు అక్రమ చలామణీ నిరోధక సంస్థకు తాత్కాలిక డిప్యూటీ చీఫ్‌గా పనిచేశారు.

మరోరెండు కీలక పదవుల్లో భారత అమెరికన్లను నామినేట్ చేసిన ట్రంప్..

» ప్రపంచ బ్యాంకులో రుణాలు అందించే విభాగమైన అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంకుకు అమెరికా ప్రతినిధిగా భారతీయ అమెరికన్ న్యాయవాది అశోక్ మైఖేల్ పింటోను ట్రంప్ నామినేట్ చేశారు.

» పారిస్ కేంద్రంగా పనిచేసే ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ(ఓఈసీడీ)కు తన రాయబారిగా భారతీయ అమెరికన్ సీనియర్ దౌత్యవేత్త మనీషాసింగ్‌ను ట్రంప్ నామినేట్ చేశారు.

¤ జిన్నెత్ బెడోయా లిమాకు వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ప్రైజ్

కొలంబియాకు చెందిన ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు జిన్నెత్ బెడోయా లిమాకు.. 2020 యునెస్కో వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ప్రైజ్ దక్కింది.

» ఇంటర్నేషనల్ జ్యూరీ ఆఫ్ మీడియా ప్రొఫెషనల్స్ చేసిన పరతిపాదన మేరకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. ప్రైజ్ కింద ఆమెకు 25 వేల డాలర్లు ఇస్తారు.

» లాటిన్ దేశం కొలంబియాలో జరుగుతున్న సాయుధ పోరాటం గురించి ఆమె అనేక కథనాలు రాశారు.

SmartPrep.in

# 8.వార్తల్లో ప్రదేశాలు

¤ పటటణం కింద 400 మీటర్ల టన్నెల్

హిమాచల్ పరదేశ్‌లోని చంబా పటటణం కింద బోరడర్ రోడ్స్ ఆరగనైజేషన్(బీఆర్‌వో) 440మీటర్ల టన్నెల్‌ను నిర్మించింది. ఈ పటటణం రిషికేశ్-ధరాసు హైవేపై ఉంది. ఈ నిర్మాణం పట్ల కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడకరీ హర్షం వయక్తం చేశారు.

» ఈ టన్నెల్ వల్ల చార్‌ధామ్ యాత్రకు వచ్చే పరయాణికుల ట్రాఫిక్ నియంతరణ సులువుకానుందని తెలిపారు.

» టన్నెల్‌తో పాటు ఆరు కిలోమీటర్ల రోడ్డు మార్గం కోసం 88 కోట్లు ఖర్చు అయినట్లు చెప్పారు.

¤ కోస్టారికా దేశంలో స్వలింగ వివాహాలకు చట్టబద్ధత

కోస్టారికా పరభుత్వం స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ విధంగా చేసిన లాటిన్ అమెరికాలోని 6వ దేశంగా కోస్టారికా నిలిచింది.

» గత సంవత్సరం ఈక్వెడార్, మెక్సికో దేశాలు స్వలింగ వివాహాలకు అనుమతించింది.

¤ భారత్‌లో పెట్టుబడులకు అనువైన ప్రదేశాలను ప్రకటించిన ఇన్వెస్ట్ ఇండియా

దేశంలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించే అధిక సామర్థ్యం కలిగిన తొమ్మిది ప్రాంతాలను ఇన్వెస్ట్ ఇండియా, జేఎల్ఎల్ ఇండియా ప్రకటించింది.

» చెన్నై-తిరుపతి-నెల్లూరు మూడు నగరాల నడవా (ట్రై సిటీ గ్రోత్ కారిడార్) శ్రీసిటీ, ముంబై-ఔరంగాబాద్, గురుగ్రామ్-బివాడీ-నిమ్రానా కారిడార్, నోయిడా-గ్రేటర్ నోయిడా-యమునా ఎక్స్‌ప్రెస్‌వే, బెంగళూరు, హైదరాబాద్, పుణే, అహ్మదాబాద్, వడోదర-బరూచ్-అంకలేశ్వర్ క్లస్టర్ అందులో ఉన్నాయి.

¤ భారత్‌లో స్వచ్ఛ నగరాల రేటింగ్స్‌ను పరకటించిన కేంద్రం

దేశంలో వ్యర్థాల నిర్వహణలో సమర్థంగా వ్యవహరించిన నగరాలకు కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ 'గార్బేజ్ ఫ్రీ నగరాలుగా' అత్యుత్తమ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఆరు నగరాలకు 5స్టార్, 65 నగరాలకు 3స్టార్, 70 నగరాలకు ఒక స్టార్ ప్రకటిస్తున్నట్లు గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ తెలిపారు. 2019-20 సంవత్సరానికి గానూ మొత్తం 1435 నగరాలు ఈ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా, 141 నగరాలకు రేటింగ్స్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

5స్టార్ నగరాలు..

స్వచ్ఛ నగరాల రేటింగ్స్‌లో అంబికాపుర్(చత్తీస్‌గఢ్), రాజ్‌కోట్, సూరత్ (గుజరాత్), మైసూర్(కర్ణాటక), ఇండోర్(మధ్యప్రదేశ్), నవీ ముంబయి(మహారాష్ట్ర)లకు అత్యున్నత 5స్టార్ లభించింది.

3స్టార్ నగరాలు

గార్బేజ్ ఫ్రీ నగరాలుగా 3 స్టార్ రేటింగ్ పొందిన వాటిలో న్యూదిల్లీ, కర్నాల్(హరియాణా), చండీగఢ్, అహ్మదాబాద్(గుజరాత్), భోపాల్(మధ్యప్రదేశ్), జంషడ్‌పుర్(ఝార్ఖండ్), తిరుపతి, విజయవాడ (ఆంధ్రప్రదేశ్) తదితరాలు ఉన్నాయి.

1స్టార్ నగరాలు

దిల్లీ కంటోన్మెంట్, రోహ్‌తక్(హరియాణా), గ్వాలియర్(మధ్యప్రదేశ్), వడోదర, భావ్‌నగర్(గుజరాత్), ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, పలమనేరు(చిత్తూరు జిల్లా), చీరాల(ప్రకాశం జిల్లా), సత్తెనపల్లి(గుంటూరు జిల్లా) తదితరాలకు 1 స్టార్ లభించింది.

¤ దిల్లీ విమానాశ్రయం.. మధ్య ఆసియాలో ఉత్తమం

జీఎంఆర్ కన్సార్షియం ఆధ్వర్యంలో నడుస్తున్న దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం భారత్, మధ్య ఆసియాలో ఉత్తమ విమానాశ్రయంగా గుర్తింపు పొందింది.

» స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌పోర్ట్ అవార్డ్స్‌లో ఈ గౌరవం పొందినట్లు జీఎంఆర్ సంస్థ తెలిపింది. వరుసగా రెండోఏడాదీ 'గ్లోబల్ 4 స్టార్ ఎయిర్‌పోర్ట్' గుర్తింపు లభించినట్లు పేర్కొంది.

» మధ్య ఆసియాలో దీని తర్వాతి స్థానాల్లో ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కొలంబో విమానాశ్రయాలున్నాయి.

¤ అత్యుత్తమ ప్రాంతీయ విమానాశ్రయంగా బీఐఎఎల్

బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం (బీఐఎఎల్) భారతదేశం-మధ్య ఆసియా పరిధిలో అత్యుత్తమ ప్రాంతీయ విమానాశ్రయంగా గుర్తింపు పొందినట్లు బీఐఎఎల్ ఎండీ హరి.కె.మురార్ తెలిపారు.

» ఈ పురస్కారం రావడం ఇది మూడోసారని ఆయన పేర్కొన్నారు.

¤ ఎవరెస్టు శిఖరంపై 5జీ సేవలు

ప్రపంచంలోకెల్లా అత్యంత ఎత్తయిన పర్వతంగా పేరుగాంచిన ఎవరెస్టు శిఖరంపై అత్యాధునిక 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

» టిబెట్‌లో సముద్ర మట్టం నుంచి 6,500 మీటర్ల ఎత్తులో ఏర్పాటుచేసిన బేస్‌స్టేషన్ పనిచేయడం ప్రారంభించింది. ప్రపంచంలోకెల్లా అత్యంత ఎక్కువ ఎత్తులో ఏర్పాటుచేసిన బేస్‌స్టేషన్ ఇదే. దీన్ని చైనా మొబైల్, హువావే సంయుక్తంగా ఏర్పాటుచేశారు.

SmartPrep.in

# ౨. నివేదికలు — సర్వేలు

¤ హెచ్‌సీక్యూ వల్ల వైరస్ ముప్పు తగ్గుతుంది: ఐసీఎంఆర్

వ్యక్తిగత రక్షణ పరికరాల(పీపీఈ) వాడకంతో పాటు యాంటీ-మలేరియా ఔషధం హైడ్రాక్సీ క్లోరోక్విన్(హెచ్‌సీక్యూ)ను నిరంతరం తీసుకోవడం వల్ల కరోనా వైరస్ సోకే ముప్పు తగ్గుతుందని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా అధ్యయనం వెలలడించింది.

» హెచ్‌సీక్యూ వాడకం వల్ల కరోనాపై పోరులో దేశాన్ని ముందుండి నడిపిస్తున్న వైద్యులు, ఇతర సిబ్బంది కరోనా వైరస్ బారిన పడటం గణనీయంగా తగ్గిందని తేల్చింది.

» నాలుగు కంటే ఎక్కువ డోసులు తీసుకోవడం వల్ల వైరస్ సోకే ముప్పు గణనీయంగా తగ్గినట్లు పేర్కొంది.

» కొవిడ్-1౯ తీవ్ర స్థాయిలో ఉన్నవారిలో మాత్రం ఇది ఎలాంటి ప్రయోజనాలను అందించలేదని తెలిపింది.

¤ భారత్‌లో లాక్‌డౌన్ వల్ల రూ.30,33,704 కోట్ల జీఎస్‌డీపీ నష్టం

లాక్‌డౌన్ కారణంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు.. రూ.30,33,704 కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్-జీఎస్‌డీపీ)ని నష్టపోయినట్లు ఎస్‌బీఐ ఆర్థిక పరిశోధన బృందం తన నివేదికలో అంచనా వేసింది. దేశ జీడీపీలో ఇది 13.5%కి సమానం.

» ఇందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.1,4౯,28౯ కోట్లు, తెలంగాణ వాటా రూ.1,45,563 కోట్లని పేర్కొంది. ఈ రెండు రాష్ట్రాలు తమ వార్షిక జీఎస్‌డీపీలో 14.౯%, 14.6% మేర నష్టపోయినట్లు వెల్లడించింది.

» అత్యధికంగా నష్టపోయిన రాష్ట్రాల జాబితాలో ఏపీ తొమ్మిదో స్థానం, తెలంగాణ పదో స్థానంలో ఉన్నాయి. జాతీయస్థాయి జీడీపీలో ఏపీ వాటా 4.౯%, తెలంగాణ వాటా 4.8% మేర తగ్గిపోయినట్లు పేర్కొంది.

» మహారాష్ట్ర రూ.4.7 లక్షల కోట్లు, తమిళనాడు రూ.2.8 లక్షల కోట్లు, గుజరాత్ రూ.2.6 లక్షల కోట్ల మేర జీఎస్‌డీపీని నష్టపోయినట్లు నివేదిక తెలిపింది.

¤ భారత్‌లో నిరుద్యోగ రేటు 24.3 శాతం!: సీఎంఐఈ

కరోనా కట్టడిలో భాగంగా విధించిన లాక్‌డౌన్‌తో దేశవ్యాప్తంగా నిరుద్యోగ రేటు పెరుగుతోంది. మే 24 నాటికి ముగిసిన వారాంతంతో దేశంలో నిరుద్యోగ రేటు 24.3శాతంగా ఉన్నట్లు సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి(సీఎంఐఈ) నివేదిక వెల్లడించింది. అంతకు ముందు వారాంతంలో నిరుద్యోగ రేటు 24శాతంగా ఉన్నట్లు పేర్కొంది.

¤ కరోనా సంక్షోభం తర్వాత రవాణా రంగంలో కోటి ఉద్యోగాలు!

కరోనా సంక్షోభం తర్వాత ప్రపంచవ్యాప్తంగా రవాణా రంగంలో ఉపాధి అవకాశాలు పెరగవచ్చని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఐక్యరాజ్యసమితి ఆర్థిక కమిషన్ రూపొందించిన నివేదిక వెలలడించింది. రవాణా రంగం పర్యావరణ హితంగా మారేందుకు పెట్టుబడులు పెడితే కోటి ఉద్యోగాలు సృష్టించవచ్చని పేర్కొంది. దేశాలు కాలుష్యరహితంగా, ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థలుగా రూపొందడానికి దోహదపడుతుందని తెలిపింది.

నివేదికలోని మరిన్ని అంశాలు..

» పర్యావరణహిత వాహనాలవల్ల కర్బన ఉద్గారాలు, వాయు, శబ్ద కాలుష్యాలు కూడా తగ్గుతాయని తెలిపింది.

» రవాణా రంగంలో 50 శాతం వరకు విద్యుత్ వాహనాలు తయారు చేస్తే... యూఎన్ఈసీఈ ప్రాంతంలో మరో 29 లక్షల ఉద్యోగాలు కల్పించవచ్చని నివేదిక తెలిపింది.

» ఇవే దేశాలు ప్రజారవాణాలో పెట్టుబడులు పెడితే 50 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమని పేర్కొంది.

¤ భారత్‌లో మూతపడనున్న పర్యాటక సంసథలు

కరోనా సంక్షోభం కారణంగా దేశంలో ప్రయాణ, పర్యాటక రంగాలు తీవ్రఇబ్బందులకు గురయ్యాయని బీఓటీటీ ట్రావెల్ సెంటిమెంట్ ట్రాకర్ తన నివేదికలో వెలలడించింది. ఈ రంగానికి చెందిన దాదాపు 40 శాతం కంపెనీలు వచ్చే 3 నుంచి 6 నెలలపాటు పూర్తిగా, మరో 36 శాతం సంస్థలు పాక్షికంగా మూతపడే ప్రమాదమున్నదని తెలిపింది.

నివేదిలోని అంశాలు..

» లాక్‌డౌన్ సమయంలో 81 శాతం ప్రయాణ, పర్యాటక సంస్థలు దాదాపు పూర్తిస్థాయిలో, మరో 15 శాతం కంపెనీలు 75 శాతం మేరకు ఆదాయాన్ని కోల్పోయినట్టు పేర్కొంది.

» దేశంలోని వివిధ ప్రాంతాల్లో గల 2,300కుపైగా ప్రయాణ, పర్యాటక సంస్థల యజమానులు, ప్రతినిధులపై బీఓటీటీ 10 రోజుల పాటు ఈ సర్వే నిర్వహించింది.

» కరోనా వైరస్ వ్యాప్తి వల్ల నెలకొన్న అనిశ్చితితో ప్రస్తుతం 38.6 శాతం కంపెనీలు ఉద్యోగాల్లో కోతలు విధించబోతున్నాయని నివేదికలో తెలిపింది.

¤ మూడో త్రైమాసికంలో భారత్‌కు మాంద్యం ముప్పు: డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్

భారత ఆర్థిక వ్యవస్థకు 2020-21 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో మాంద్యం ముప్పు పొంచి ఉందని డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీస్ నివేదిక అంచనా వేసింది. కరోనావైరస్ కారణంగా దేశవ్యాప్తంగా ఆదాయాలు, ఉద్యోగాలు కోల్పోవాల్సి రావడంతో వినియోగదారులు అధికంగా ఖర్చు పెటట్లేకపోవొచ్చు. ఈ పరభ్రావం దేశ ఆర్థిక వయవ్సథప్పై పడుదుందని తెలిపింది.

నివేదికలోని అంశాలు..

» దేశ ఆర్థిక పునరుత్తేజం ప్రభుత్వ ఉద్దీపన ప్యాకేజీ అమలు సమర్థత, వ్యవధిపై ఆధారపడి ఉంటుంది.

» ఆర్థిక వయవ్సథలప్పై ఉద్దీపన చరయల్ పరభ్రావం.. లాక్‌డౌన్ ఉపసంహారణకు తీసుకున్న సమయం, ఇటీవల ప్రకటించిన ఉద్దీపన చర్యల అమలులో సమర్థత, అమలుపరచడానికి పట్టే సమయం అనే మూడు అంశాల ఆధారంగా ఉంటుందని వెలల్డించింది.

» కేంద్ర ప్రభుత్వం అతి పెద్ద ఉద్దీపన పథకం ప్రకటించడంతో ఆర్థిక కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోందని నివేదిక వెల్లడించింది.

¤ మే 17 నాటికి భారత్‌లో నిరుద్యోగం రేటు 17 శాతం: సీఎంఐఈ

మే 17తో ముగిసిన వారంలో దేశంలో నిరుద్యోగిత రేటు 24 శాతంగా ఉందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) తన నివేదికలో వెలల్డించింది. దేశంలో కరోనా లాక్‌డౌన్ కారణంగా నిరుద్యోగం పెరుగుతోంది. కేంద్ర పరభ్రుత్వం సడలింపులు ఇస్తున్నా.. నిరుద్యోగిత రేటు ఎక్కువ అవుతోందని తెలిపింది.

నివేదికలోని అంశాలు..

» గ్రామాల్లో నిరుద్యోగిత రేటు 23 శాతం ఉండగా.. పట్టణాల్లో 27 శాతం ఉందని చెప్పింది.

» లాక్‌డౌన్ ఎత్తివేసిన తర్వాత ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించటం ప్రభుత్వానికి అతిపెద్ద సవాలని సీఎంఐఈ నివేదిక స్పష్టం చేసింది. ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు చాలా కాలం పడుతుందని అంచనా వేసింది.

¤ భారత్ నుంచి 1600 కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడులు వెనక్కి: సీఆర్ఎస్

కరోనా పరభ్రావంతో అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నట్లు సీఆర్ఎస్ తన నివేదికలో పేర్కొంది. ఇటీవల ఆసియా దేశాల నుంచి మొత్తం 26 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వెనక్కి మళ్లాయని తెలిపింది. ఇందులో ఒక్క భారత్ నుంచే 16 బిలియన్ డాలర్లు ఉపసంహరించుకున్నట్లు స్పష్టం చేసింది.

» ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కోవిడ్-19 ప్రభావాన్ని అంచనా వేస్తూ ఈ నివేదిక రూపొందించినట్లు సీఆర్ఎస్ తెలిపింది.

¤ భారత్‌లో ఉపాధి కోల్పోయే ముప్పు ఎక్కువ: క్రిసిల్

కరోనావైరస్ కారణంగా భారత్‌లో ప్రస్తుతం ఉన్న లాక్‌డౌన్ వల్ల ఆయా రాష్ట్రాల్లో ఉపాధి కోల్పోయే ముప్పు ఎక్కువగా ఉన్నట్లు దేశీయ రేటింగ్ సంస్థ క్రిసిల్ తన నివేదికలో వెల్లడించింది.

నివేదికలోని అంశాలు..

» రుణభారం ఎక్కువ కావడం, పెట్రోలియం/ మద్యం అమ్మకాలు/ స్టాంపు డ్యూటీలపైనే ఆధారపడడం వంటి కారణాల వల్ల ఏపీ, రాజస్థాన్, యూపీలు ఆర్థిక ఇబ్బందుల్లో పడవచ్చని అంచనా వేసింది.

» ఏపీ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, తెలంగాణ కలిపి దేశంలో నిర్మాణ రంగంలో 60% వాటా కలిగిఉందని వివరించింది.

» కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్న 8 రాష్ట్రాల నుంచే 60% పైగా జీడీపీ వచ్చేదనీ, ఆంక్షలను కొనసాగించడం వల్ల ఆర్థిక వ్యవస్థపై గట్టి ప్రభావమే పడుతుందని పేర్కొంది.

¤ కరోనాతో భారత్‌లో 13.6 కోట్ల ఉద్యోగాలకు ముప్పు!: ఆర్థర్ డి.లిటిల్

కొవిడ్-19 ప్రభావంతో ఆర్థిక వ్యవస్థలో ఏర్పడ్డ ఇబ్బందుల వల్ల, భారత్‌లో సుమారు 13.6 కోట్ల ఉద్యోగాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ ఆర్థర్ డి.లిటిల్ తన నివేదికలో వెలలడించింది. 12 కోట్ల మంది పేదరికంలోకి జారుకుంటారని అంచనావేసింది.

నివేదికలోని అంశాలు..

» దేశంలో పరస్తుతం ఉన్న లాక్‌డౌన్ కారణంగా వినియోగదారు ఆదాయంపై ప్రభావం పడి, వ్యయాలు, పొదుపు తగ్గిపోతాయని పేర్కొంది. తలసరి ఆదాయం క్షీణించడమే కాక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) కూడా పడిపోతుందని వెల్లడించింది.

» దేశ జీడీపీ 2020-21లో 10.8 శాతం మేర కుంచించుకు పోతుందని, 2021-22లో కేవలం 0.8 శాతం వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేసింది.

» పరస్తుతం భారత్‌లో నిరుద్యోగ రేటు 7.6 శాతంగా ఉండగా.. అది 35 శాతానికి పెరగవచచ్చని నివేదికలో తెలిపింది.

¤ 2033 నాటికి ట్రిలియన్ డాలర్ క్లబ్‌లోకి అంబానీ: కంపేరిజన్ నివేదిక

ఆసియాలో అత్యంత ధనవంతుడైన ముకేశ్ అంబానీ ఆస్తి 2033 నాటికి ట్రిలియన్ (లక్ష కోట్ల) డాలర్లకు చేరుకోవచ్చని కంపారిజన్ అనే సంస్థ తన నివేదికలో తెలిపింది. 'అమెజాన్' అధ్యక్షుడు జెఫ్ బెజోస్ 2026 నాటికి ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా

ఆవిర్భవించే అవకాశమున్నట్లు పేర్కొంది. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ప్రస్తుతం బెజోస్ 143 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే అత్యంత ధనికుడిగా కొనసాగుతున్నాడు. రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) చైర్మన్ అంబానీ ప్రస్తుత ఆస్తి 52 బిలియన్ డాలర్లు (రూ.3.93 లక్షల కోట్లు).

» ప్రపంచంలోని ధనవంతమైన కంపెనీలు, వ్యక్తుల ఆస్తుల చారిత్రక విలువలు, కీలక మైలురాళ్ల విశ్లేషణల ఆధారంగా ఈ నివేదికను తయారు చేసినట్లు కంపారిజన్ వెల్లడించింది.

నివేదికలో మరిన్ని అంశాలు..

» జెఫ్ బెజోస్ తర్వాత చైనాకు చెందిన రియల్ ఎస్టేట్ దిగ్గజం జు జియాయిన్ 2027 నాటికి ప్రపంచంలోనే రెండో ట్రిలియనీరుగా ఎదగనునన్నట్లు చెప్పింది.

» ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్ 2036 నాటికి ట్రిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరవచ్చని తెలిపింది.

» చైనా ఈ-కామర్స్ దిగ్గజం అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా 2030లో ఈ స్థాయికి చేరుకోగలరని అంచనా వేసింది.

¤ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు రూ.660 లక్షల కోట్ల నష్టం: ఏడీబీ

కరోనా వైరస్ (కొవిడ్-19)తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దాదాపు రూ.435- 660 లక్షల కోట్ల (5.8- 8.8 లక్షల కోట్ల డాలర్లు) మేర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) తన నివేదికలో పేర్కొంది. ప్రపంచ జీడీపీలో ఈ విలువ 6.4- 9.7 శాతానికి సమానం.

నివేదికలో మరిన్ని అంశాలు..

» దక్షిణాసియా జీడీపీపై రూ.10-16 లక్షల కోట్ల (14,200- 21,800 కోట్ల డాలర్లు) వరకు ప్రభావం ఉండొచ్చు. భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ అమలు చేస్తున్న కఠిన ఆంక్షల వల్ల దక్షిణాసియా జీడీపీ 3.9-6 శాతం మేర తగ్గొచ్చని అంచనావేసింది.

» కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణ చర్యలు 3 నెలల పాటు కొనసాగితే ఆసియా పసిఫిక్ ఆర్థిక వ్యవస్థకు 1.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.128 లక్షల కోట్లు) మేర నష్టం రావొచ్చు. 6 నెలలు పాటు ఆంక్షలు కొనసాగితే 2.5 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.185 లక్షల కోట్లు) నష్టం ఏర్పడే అవకాశం ఉంది. ప్రపంచానికి వాటిల్లే మొత్తం నష్టంలో ఈ ప్రాంత వాటా సుమారు 30 శాతం ఉంటుందని తెలిపింది.

» చైనా ఆర్థిక వ్యవస్థకు 1.1-1.6 లక్షల కోట్ల డాలర్ల (రూ.80- 120 లక్షల కోట్లు) వరకు నష్టం రావొచ్చని పేర్కొంది.

¤ ఉద్దీపన ప్యాకేజీతో ద్రవ్యలోటు రెండింతలు!: ఎస్‌బీఐ

2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత్ ద్రవ్యలోటు రెండింతలకు పైగా పెరిగి 7.9 శాతానికి చేరే అవకాశం ఉందని ఎస్‌బీఐ పరిశోధనా విభాగం తన తాజా నివేదికలో అంచనా వేసింది. కరోనా ప్రభావంతో కుదేలైన ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షల కోట్ల ఉద్దీపన ప్రకటించిన నేపథ్యంలో ఈ నివేదిక విడుదల చేసింది.

» అంతకుముందు అంచనా ప్రకారం 2020-21 ద్రవ్యలోటు 3.5 శాతంగా నమోదుకావొచ్చన్నది ఎస్‌బీఐ రిసెర్చ్ పేర్కొంది.

» ఉద్దీపన చర్యలకు వెచ్చించే నిధులతో పాటు, ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం, డీఏ చెల్లింపు నిలిపివేత లాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. 2020-21 సంవత్సరానికి ప్రాథమిక ద్రవ్యలోటు అంచనాను జీడీపీలో 7.9 శాతంగా సవరిస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది.

¤ భారత విమాన రంగానికిరూ.35,000 కోట్లు అవసరం: ఇక్రా

లాక్‌డౌన్ నేపథ్యంలో భారత్‌లో విమానయాన కార్యకలాపాలు నిలిపివేయడం వల్ల ఆ రంగానికి రోజువారీ రూ.75-90 కోట్ల మేర నికర నష్టం వస్తుందని.. 2021-23 ఆర్థిక సంవత్సరాల్లో రూ.32,500-35,000 కోట్ల అదనపు నిధులు అవసరమవుతాయని రేటింగ్ సంస్థ ఇక్రా తన నివేదికలో అంచనా వేసింది.

» 2021-22లో పరిశ్రమలో రుణ స్థాయి రూ.46500 కోట్లకు చేరుకోవచ్చని.. అదే సమయంలో పరిశ్రమ ఆదాయంలో 44 శాతం మేర క్షీణించవచ్చనీ వెల్లడించింది.

నివేదికలో మరిన్ని అంశాలు..

» 2021-23లో విమానయాన రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు(సీఏజీఆర్) 26 శాతం మేర క్షీణించవచ్చు.

» 2019-20 ఆర్థిక సంవత్సరంలో దేశీయ ప్రయాణికుల రద్దీలో వృద్ధి ఏడేళ్ల కనిష్ఠ స్థాయి 0.7 శాతానికి చేరగా.. అంతర్జాతీయ రద్దీ 13.5 శాతం కనిష్ఠంగా నమోదైంది.

» ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2020-21)లో దేశీయ ప్రయాణికుల రద్దీ 41-46 శాతం మేర క్షీణించవచ్చు. అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ సైతం 67-72 శాతం మేర తగ్గవచ్చనీ నివేదికలో తెలిపింది.

¤ కరోనాతో పర్యటకానికి 1.2 ట్రిలియన్ డాలర్ల నష్టం: యూఎన్‌డబ్ల్యూటీఓ

కరోనా వైరస్ పరభావంతో పరపంచవ్యాప్తంగా ఏరపడిన సంక్షోభం కారణంగా 2020లో పర్యటక రంగ ఆదాయం 60- 80 శాతం మేర క్షీణిస్తుందని ప్రపంచ పర్యటక సంస్థ (యూఎన్‌డబ్ల్యూటీఓ) అంచనా వేసింది. సుమారు 1.2 ట్రిలియన్ డాలర్లు (రూ.91 లక్షల కోట్లు) మేర నష్టం వాటిల్లనుందని తన నివేదికలో వెలలడించింది.

నివేదికలోని మరిన్ని అంశాలు...

» 2019 గణాంకాలతో పోలిస్తే పర్యాటక రంగంపై కనిష్ఠంగా 60 శాతం నష్టం వాటిల్లే అవకాశం ఉందని.. లక్షలాది మంది జీవనోపాధిపై ప్రభావం పడుతుందని యూఎన్‌డబ్ల్యూటీఓ అభిప్రాయపడింది.

» 2020 తొలి త్రైమాసికంలో అంతర్జాతీయంగా పర్యటకుల రాక 22 శాతం పడిపోయిందని తెలిపింది.

» ప్రాంతాలవారీగా చూస్తే.. ఆసియా పసిఫిక్‌లో 3.3 కోట్లు, ఐరోపా 2.2 కోట్ల మంది పర్యటకులు తగ్గారని వెలలడించింది.

» యూఎన్‌డబ్ల్యూటీఓ ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకుని.. పర్యటక రంగంలో నష్టాలను 3 దశల్లో అంచనా వేసింది . జులైలో ఆంక్షలు సడలిస్తే 58 శాతం, సెప్టెంబరులో సడలిస్తే 70 శాతం, డిసెంబర్ వరకు వేచి చూస్తే 78 శాతం నష్టం ఏరపడుతుందని స్పష్టం చేసింది.

¤ 2020-21లో భారత వృద్ధి రేటు సున్నా: మూడీస్

2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి రేటు సున్నాకు చేరుతుందని మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ అంచనా వేసింది. కరోనా వైరస్ కారణంగా ఆర్థిక రంగం బలహీనమవడం, ద్రవ్యలోటు పెరిగిపోవడమే దీనికి కారణమని తన నివేదికలో పేర్కొంది.

» 2021-22 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి గణనీయంగా పెరిగి 6.6 శాతానికి చేరొచ్చని అంచనావేసింది.

¤ భారత్‌లో 27.11 శాతానికి పెరిగిన నిరుద్యోగిత రేటు: సీఎంఐఈ

కొవిడ్-19, లాక్‌డౌన్ పరిణామాల నేపథ్యంలో దేశంలో నిరుద్యోగిత రేటు మే 3 నాటికి 27.11 శాతానికి చేరిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) తన నివేదికలో వెల్లడించింది.

» భారత్‌లో కరోనా మహమ్మారి వ్యాప్తి మార్చిలో పారంభంకాగా అప్పుడు నిరుద్యోగిత రేటు 8.74 శాతంగా ఉండగా.. ఏప్రిల్‌లో 23.52 శాతానికి పెరిగిందని పేర్కొంది.

నివేదికలోని మరిన్ని అంశాలు...

» రెడ్ జోన్‌లు అధికంగా ఉంటున్న పట్టణ ప్రాంతంలోనే నిరుద్యోగిత రేటు గణనీయంగా పెరిగిందని సీఎంఐఈ తెలిపింది.

» గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 26.69 శాతం కాగా.. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 29.22 శాతంగా ఉందని చెప్పింది.

» పుదుచ్చేరిలో అత్యధికంగా నిరుద్యోగిత రేటు 75.8 శాతంగా నమోదుకాగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళనాడు (49.8%), ఝార్ఖండ్ (47.1%), బిహార్ (46.6%) ఉన్నట్లు వెల్లడించింది.

» మహారాష్ట్రలో నిరుద్యోగిత రేటు 20.9 శాతంగా ఉండగా.. ఉత్తరప్రదేశ్‌లో 21.5%, కర్ణాటకలో 29.8 శాతంగా నమోదైనట్లు పేర్కొంది.

» కొండ ప్రాంతాలు ఎక్కువగా ఉండే రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్ (2.2%), సిక్కిం (2.3%), ఉత్తరాఖండ్ (6.5%)లో అత్యల్ప నిరుద్యోగిత రేటు నమోదైనట్లు తెలిపింది.

¤ పీఎస్‌బీల ఎన్‌పీఏలు 2%-4% పెరగొచ్చు: బ్యాంక్ ఆఫ్ అమెరికా

ప్రభుత్వ రంగ బ్యాంకుల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 2020-21 ఆర్థిక సంవత్సరంలో 2 నుంచి 4 శాతం మేర పెరిగే అవకాశం ఉందని విదేశీ బ్రోకరేజీ సంస్థ బ్యాంక్ ఆఫ్ అమెరికా తన నివేదికలో వెల్లడించింది.

» దీంతో ప్రభుత్వం ఆయా బ్యాంకులకు 7-15 బిలియన్ డాలర్ల (సుమారు రూ.53,000-1,13,000 కోట్లు) మూలధన సాయం చేయాల్సి ఉంటుందని అంచనా వేసింది.

నివేదికలో మరిన్ని అంశాలు..

» ఉద్దీపన ప్యాకేజీలు, క్షీణించిన పన్ను వసూళ్లు-పెట్టుబడుల ఉపసంహరణతో 2020-21లో ఏకీకృత ఆర్థిక లోటు 2 శాతం మేర పెరగొచ్చని తెలిపింది.

» రీక్యాపిటలైజేషన్ అవసరాల కోసం.. ప్రభుతం రీక్యాపిటలైజేషన్ బాండ్లను జారీ చేయడం లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వద్ద ఉన్న 127 బిలియన్ డాలర్ల (సుమారు రూ.9.5 లక్షల కోట్లు) భారీ నిల్వల నుంచి పీఎస్‌బీల మూలధన అవసరాలు తీర్చాల్సి ఉంటుందని సూచించింది.

¤ అత్యధికంగా నిరాశ్రయులు భారత్‌లోనే: యూనిసెఫ్

ప్రపంచంలోనే అత్యధికంగా 2019లో భారత్‌లో సుమారు 50 లక్షల మంది నిరాశ్రయులయ్యారని ఐరాస బాలల నిధి విభాగం 'యూనిసెఫ్' విడుదల చేసిన 'లాస్ట్ ఎట్ హోమ్' నివేదికలో వెల్లడించింది.

» తర్వాతి స్థానాల్లో ఫిలిప్పీన్స్, బంగ్లాదేశ్, చైనాలు ఉన్నట్టు పేర్కొంది.

» 2019లో 50,37,000 మంది భారతీయులు దేశంలోని ఇతర ప్రాంతాలకు తరలిపోగా...వీరిలో 50,18,000 మంది ప్రకృతి వైపరీత్యాల కారణంగా; 19 వేల మంది ఘర్షణలు, హింస కారణంగా నిరాశ్రయులయ్యారని వివరించింది.

» 2019లో ప్రపంచ వ్యాప్తంగా 3.30 కోట్ల మంది నిర్వాసితులుగా మారగా... వీరిలో 1.2 కోట్ల మంది చిన్నారులే ఉన్నారని యునిసెఫ్ పేర్కొంది.

¤ భారత్‌లో తయారీ రంగ కార్యకలాపాలు 27.4కు పతనం: ఐహెచ్‌ఎస్ మార్కిట్

కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు దేశవ్యాపత్‌గా విధించిన లాక్‌డౌన్‌తో.. ఏప్రిల్‌లో తయారీ రంగ పర్చేసింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 27.4కు పడిపోయినట్లు ఐహెచ్‌ఎస్ మార్కిట్ నివేదిక వెల్లడించింది.

» మార్చిలో పీఎంఐ 51.8గా నమోదైనట్లు తెలిపింది.

» గత 15 సంవత్సరాలుగా పీఎంఐ డేటా సేకరణ జరుగుతుండగా.. ఈ స్థాయిలో పతనం నమోదు కావడం ఇదే తొలిసారి అని సర్వే పేర్కొంది.

నివేదికలోని అంశాలు..

» దాదాపు 32 నెలల వృద్ధి తర్వాత పీఎంఐ సూచీ దిగువకు పడిపోయినట్లు సర్వే వెల్లడించింది.

» వ్యాపార కార్యకలాపాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ఏప్రిల్‌లో డిమాండ్ భారీగా తగ్గిపోయినట్లు తెలిపింది.

» గడిచిన రెండున్నరేళ్లలో ఎప్పుడూ లేనంతగా కొత్త ఆర్డర్లు తగ్గిపోయాయని పేర్కొంది.

# 10.క్రీడలు

¤ అత్యధికంగా ఆర్జిస్తున్న క్రీడాకారుల జాబితా విడుదల

ప్రపంచంలో అత్యధికంగా ఆర్జిస్తున్న క్రీడాకారుల టాప్-100 జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది. ఇందులో భారత్ నుంచి విరాట్ కోహ్లీకి మాత్రమే చోటు దక్కింది. రూ. 196 కోట్ల వార్షిక ఆదాయంతో ఆయన 66వ స్థానంలో ఉన్నారు.

» స్విట్జర్లాండ్ టెన్నిస్ ఆటగాడు రోజర్ ఫెదరర్ కెరీర్‌లోనే తొలిసారిగా రూ.801 కోట్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

» ఫుట్‌బాల్ సూపర్‌స్టార్లు క్రిస్టియానో రొనాల్డో (పోర్చుగల్, రూ.794 కోట్లు) ద్వితీయ, లియొనెల్ మెస్సి (అర్జెంటీనా, రూ.786 కోట్లు) తృతీయ స్థానాలు సాధించారు.

» మొత్తం 100 మంది జాబితాలో 35 మంది బాస్కెట్‌బాల్ ఆటగాళ్లు ఉన్నారు.

¤ అథ్లెట్ల కోసం ఖేలో ఇండియా ఈ-పాఠశాల

దేశంలోని మారుమూల ప్రాంతాల్లోని అథ్లెట్లకు శిక్షణ ఇచ్చేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఖేలో ఇండియా 'ఈ-పాఠశాల' ఆన్‌లైన్ కోచింగ్ కార్యక్రమాన్ని రూపొందించింది. బాక్సింగ్, ఫుట్‌బాల్, హాకీ సహా మొత్తం 21 క్రీడాంశాల్లో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వనున్నారు.

» ఈ తరగతుల్లో ఆయా క్రీడల్లో ప్రావీణ్యం పొందిన ప్లేయర్లతో గెస్ట్‌లెక్చర్ ఇచ్చేలా కార్యక్రమాన్ని సాయ్ రూపకల్పన చేసింది.

¤ అథ్లెట్ కిరణ్‌జీత్‌పై నాలుగేళ్ల నిషేధం

అథ్లెట్ కిరణ్‌జీత్ కౌర్‌పై ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) నాలుగేళ్లు నిషేధం విధించింది. నిషేధిత ఉత్ప్రేరకం 'ఎనోబోసర్మ్' వాడినట్లు రుజువు కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2019 డిసెంబరు 15న కోల్‌కతాలో జరిగిన టాటా స్టీల్ 25 కిలోమీటర్ల పరుగులో కిరణ్‌జీత్ బంగారు పతకం గెలుచుకుంది. ఆమె ఉత్ప్రేరకం వాడినట్లు రుజువు కావడంతో ఆ పతకాన్ని కోల్పోనున్నారు.

» 2019 డిసెంబరు 15 నుంచే నిషేధం అమల్లోకి వస్తుందని వాడా పేర్కొంది.

¤ పాకిస్థాన్ వన్డే జట్టు కెప్టెన్‌గా బాబర్ ఆజమ్

పాకిస్థాన్ పరిమిత ఓవర్ల (వన్డే) క్రికెట్ కెప్టెన్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్ స్థానంలో బ్యాట్స్‌మన్ బాబర్ ఆజమ్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నియమించింది. ప్రస్తుతం బాబర్ టీ20 టీమ్ కెప్టెన్‌గా కూడా ఉన్నారు. టెస్ట్ కెప్టెన్‌గా అజర్ అలీ కొనసాగుతాడని పీసీబీ తెలిపింది.

» 2020-21 సీజన్‌కు సంబంధించిన ఆటగాళ్ల కాంట్రాక్టు జాబితాను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ప్రకటించింది. ఇందులో అజర్ అలీ, బాబర్ ఆజమ్, షహీన్ షా అఫ్రీదికి ఏ గ్రేడ్ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కింది.

» ఇమామ్, మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్, యాసిర్ షాలకు 'బి' కేటగిరీ పొందారు.

» ఈ కాంట్రాక్టు 2020 జూలై 1 నుంచి 2021 జూన్ 1 వరకు అమల్లో ఉంటుంది.

¤ భారత్‌లో 54 సమాఖ్యలకు క్రీడాశాఖ గుర్తింపు

దేశంలోని 54 జాతీయ క్రీడా సమాఖ్యలకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ వరకు గుర్తింపునిస్తూ నిర్ణయం తీసుకుంది.

» ఇందులో ఆర్చరీ, గోల్ఫ్, జిమ్నాస్టిక్స్, తైక్వాండో సమాఖ్యలకు, పారాలింపిక్స్(పీసీఐ), రోయింగ్(ఆర్ఎఫ్ఐ)కు గుర్తింపు దక్కలేదు.

¤ దక్షిణ కొరియాలో బేస్‌బాల్ లీగ్ ప్రారంభం

కరోనా మహమ్మారితో ప్రపంచవ్యాప్తంగా ఆటలన్నీ ఆగిపోయినవేళ.. దక్షిణ కొరియాలో బేస్‌బాల్ లీగ్ ప్రారంభమైంది. ఆటలు బంద్ అయ్యాక తిరిగి ప్రారంభమైన తొలి ప్రధాన ప్రొఫెషనల్ లీగ్ ఇదే కావడం విశేషం.

» కరోనా కారణంగా మ్యాచ్ చూసేందుకు అభిమానులు రాలేకపోవడంతో.. ప్రేక్షకుల చిత్రాలను నిర్వాహకులు స్టేడియంలో ఏర్పాటు చేశారు.

¤ డిస్కస్ త్రోయర్ సందీప్ కుమారిపై నిషేధం

భారత డిస్కస్ త్రో అథ్లెట్ సందీప్ కుమారిపై ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) నాలుగేళ్ల నిషేధం విధించింది.

» 2018 జూన్‌లో గువాహటిలో జరిగిన అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ సందర్భంగా ఆమె నుంచి స్వీకరించిన శాంపిల్‌లో నిషేధిత ఉత్ప్రేరకం ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెపై నిషేధం విధించారు.

¤ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు మూడో స్థానం

ఐసీసీ ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా 116 పాయింట్లతో నంబర్‌వన్ ర్యాంకును సాధించింది. న్యూజిలాండ్ (115) రెండో స్థానంలో ఉండగా.. భారత్ (114) మూడో స్థానానికి పరిమితమైంది.

» భారత జట్టు 2016 అక్టోబరు నుంచి అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. తొలిసారి ఆ స్థానాన్ని కోల్పోయింది.

» నిబంధనల ప్రకారం ఐసీసీ వార్షిక సవరింపులు చేయడంతో ర్యాంకుల్లో ఈ మార్పులు జరిగాయి.

» టెస్టు ఛాంపియన్‌షిప్‌లో మాత్రం భారత జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# 11.మరణాలు

¤ మాజీ ఫుట్‌బాలర్ బహదూర్ మృతి

» హైదరాబాద్‌కు చెందిన మాజీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు బీర్ బహదూర్ (75) మరణించారు. 1966 ఆసియా క్రీడల్లో భారత ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయనకు అటాకింగ్ ఫార్వర్డ్‌గా పేరుంది. ఈఎంఈ సెంటర్ తరఫున 1960-70 మధ్య ఆయన సంతోష్ ట్రోఫీ లాంటి పలు జాతీయ టోర్నీల్లో పాల్గొన్నారు.

¤ అజిత్ జోగి అస్తమయం

ఛత్తీస్‌గఢ్ మొదటి ముఖ్యమంత్రి అజిత్ ప్రమోద్ కుమార్ జోగి(74) కన్నుమూశారు. రాజకీయాలకంటే ముందు ఐఏఎస్‌కు ఎంపికైన ఆయన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు.

» 2000 సంవత్సరంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పాటు కాగా, ప్రథమ ముఖ్యమంత్రిగా నియమితులయి 2003 వరకు కొనసాగారు.

¤ భారత హాకీ దిగ్గజం బల్బీర్ సింగ్ కన్నుమూత

భారత హాకీ దిగ్గజం బల్బీర్ సింగ్(95) కన్నుమూశారు. 1948, 1952, 1956లో ఒలింపిక్స్‌లో స్వర్ణాలు సాధించిన భారత హాకీ జట్టులో బల్బీర్ కీలక పాత్ర పోషించారు.

» ఆధునిక ఒలింపిక్ చరిత్రలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ప్రకటించిన 16 మంది దిగ్గజాలలో బల్బీర్ ఒకరు. భారత్ నుంచి ఈ ఘనత సాధించిన ఏకైక అథ్లెట్‌గా ఈయనే.

» 1957లో భారత ప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీతో సత్కరించింది.

¤ ప్రముఖ చరిత్రకారుడు హరిశంకర్ వాసుదేవన్ మృతి

ప్రముఖ చరిత్రకారుడు, విద్యావేత్త ప్రొఫెసర్ హరిశంకర్ వాసుదేవన్ (68) కోల్‌కతాలో కన్నుమూశారు. ఆయన రష్యా, ఐరోపా, ఆసియా దేశాల చరిత్రకు సంబంధించి అనేక పరిశోధనలు చేశారు. వాసుదేవన్ కాంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టోరల్ పట్టా అందుకొన్నారు.

» ఆయన కోల్‌కతా విశ్వవిద్యాలయంతోపాటు, జామియా మిలియా ఇస్లామియా, లండన్ కింగ్స్ కాలేజీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు.

» వాసుదేవన్ చాలాకాలం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్‌గా సేవలందించారు.

¤ కరోనా వైరస్ ప్రభావంతో లోక్‌పాల్ సభ్యుడు మృతి

కరోనా వైరస్ ప్రభావంతో లోక్‌పాల్ సభ్యుడు జస్టిస్ ఏకే త్రిపాఠి(62) మరణించారు. ఆయన చత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

» ప్రస్తుత లోక్‌పాల్‌లోని నలుగురు సభ్యుల్లో త్రిపాఠి ఒకరు.

SmartPrep.in

# 12.సైన్స్ అండ్ టెక్నాలజీ

¤ ప్రైవేటు వ్యోమనౌకలో మానవుల తొలి రోదసీయానం

అంతరిక్షయానంలో మొదటిసారి ఓ ప్రైవేటు సంస్థ నిర్మించిన అంతరిక్షనౌకలో ఇదదరు వ్యోమగాములు రోదసీలోకి వెళ్లారు. ఒక ప్రైవేటు సంస్థ వ్యోమగాములను కక్ష్యలోకి పంపించడం ఇదే తొలిసారి.

» అమెరికా వ్యాపారవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ రూపొందించిన 'క్రూ డ్రాగన్' వ్యోమనౌకతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్.. నాసాకు చెందిన బాబ్ బెంఖెన్ (49), డగ్ హర్లీ (53)లతో మే 30న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)కు వెళ్లింది.

» ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ ఈ ప్రయోగానికి వేదిక అయింది.

» స్పేస్ ఎక్స్ సంస్థ.. ఈ మిషన్‌కు డెమో-2గా పేరు పెట్టింది.

» దాదాపు 19 గంటల ప్రయాణం తర్వాత వారు ఐఎస్ఎస్‌కి చేరుకున్నారు.

» 2011లో చివరిసారి అమెరికా నుంచి వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు వెళ్లారు.

భారతీయుడి పాత్ర..

ఈ రోదసి ప్రయోగంలో భారత్‌కు చెందిన ఇంజినీర్ బలరామమూర్తి చీఫ్ ఇంజినీర్‌గా వ్యవహరించారు. చెన్నైకి చెందిన ఆయన.. 9 ఏళ్లుగా స్పేస్‌ఎక్స్ సంస్థలో పనిచేస్తున్నారు.

» మానవసహిత యాత్ర సామర్థ్యమున్న వాహకనౌక అభివృద్ధి, పనితీరు నిర్ధారణలో ఆయన భాగస్వామిగా ఉన్నారు.

¤ కరోనా రోగుల చికిత్సలో 'సైటోసార్బ్'

కరోనా రోగుల చికిత్సకు సైటోసార్బ్ పరికరాన్ని ఉపయోగించడానికి బయోకాన్ అనుబంధ సంస్థ బయోకాన్ బయోలాజిక్స్‌కు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా(డీసీజీఐ) అనుమతులు ఇచ్చింది. ఇది రక్త శుద్ధి పరికరం. దీన్ని రోగుల్లో ప్రో-ఇన్‌ఫ్లమేటరీ సైటోకైన్స్ స్థాయిలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. దేశంలో కరోనా వ్యాప్తి అదుపులోకి వచ్చేంత వరకు ఈ అనుమతులు ఉంటాయి.

» 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసున్న కరోనా రోగుల చికిత్సకు దీనిని వాడేందుకు ప్రజా ప్రయోజనార్థం కింద అనుమతి పొందినట్లు బయోకాన్ పేర్కొంది.

¤ వార్తలు చదివే త్రీడీ యాంకర్

ప్రపంచంలోనే తొలిసారిగా చైనాలో కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో త్రీడీ న్యూస్ యాంకర్‌ను రూపొందించారు. చైనాకు చెందిన ప్రముఖ వార్తా సంస్థ 'జిన్హువా', సెర్చ్ ఇంజిన్ 'సొగో' సంయుక్తంగా దీన్ని తయారు చేశాయి. దీనికి 'జిన్ జియావోయి' అనే పేరు పెట్టారు.

» వార్తలకు అనుగుణంగా ముఖ కవళికల్ని మార్చడంతో పాటు మనుషుల గొంతును ఇది అనుకరిస్తుంది.

¤ బలహీనపడుతున్న భూ అయస్కాంత క్షేత్రం

ఆఫ్రికా నుంచి దక్షిణ అమెరికా మధ్య ఉన్న ప్రాంతంలో భూ అయస్కాంత క్షేత్రం క్రమంగా బలహీనపడుతోందని శాస్త్రవేత్తలు వెలలడించారు. దీన్ని 'సౌత్ అట్లాంటిక్ అనామలీ'గా పేర్కొన్నారు.

» ఐరోపా అంతరిక్ష పరిశోధన సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన 'స్వార్మ్' ఉపగ్రహ సమూహం ఈ విషయాన్ని గుర్తించింది.

» ఆ ప్రదేశంలో అయస్కాంత సామర్థ్యం 24వేల నానోటెస్లాల స్థాయి నుంచి 22వేల నానోటెస్లాలకు తగ్గిందని శాస్త్రవేత్తలు వివరించారు. గడిచిన 200 ఏళ్లలో భూ అయస్కాంత క్షేత్రం దాదాపు 9 శాతం మేర శక్తిని కోల్పోయిందని పేర్కొన్నారు.

» అయస్కాంత క్షేత్రానికి సంబంధించిన ధ్రువాలు పరస్పరం మార్పిడి చెందబోతున్నాయనడానికి ఇది నిదర్శనం కావొచ్చని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు.

» భూమి ఉపరితలం నుంచి 3వేల కిలోమీటర్ల లోపల ద్రవీకృత ఇనుముతో కూడిన కోర్ భాగం ఉంది. దాని భ్రమణం కారణంగా పుడమి చుట్టూ అయస్కాంత క్షేత్రం ఏర్పడుతోంది. ఇది భూమికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తోంది.

¤ ఒకే ఆప్టికల్ చిప్‌తో అత్యంత వేగవంతమైన డేటా

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ డేటాను ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు సాధించారు. దీనికోసం వీరు ఒకే ఆప్టికల్ చిప్‌ను ఉపయోగించారు. దీని ద్వారా వెయ్యి హై డెఫినిషన్ (హెచ్‌డీ) సినిమాలను సెకను కన్నా తక్కువ వ్యవధిలోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

» పరిశోధనలో భాగంగా ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు.. ఒకే కాంతి వనరు నుంచి సెకనుకు 44.2 టెరాబిట్ల (టీబీపీఎస్) డేటా వేగాన్ని సాధించారు. వీరు మెల్‌బోర్న్‌లోని ఆర్ఎంఐటీ విశ్వవిద్యాలయం నుంచి క్లేటన్‌లోని మోనాష్ వర్సిటీ మధ్య 76.6 కిలోమీటర్ల పొడవైన ఆప్టికల్ ఫైబర్లపై దీన్ని ప్రయోగించారు.

» ఈ పరిశోధనలో 'మైక్రో కోంబ్' అనే కొత్త పరికరాన్ని ఉపయోగించారు. దీనికి 80 లేజర్లకు సమానమైన సామర్థ్యం ఉంది.

» ప్రపంచవ్యాప్తంగా నెట్‌వర్క్ కనెక్షన్ల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ ఆవిష్కారం తోడ్పడుతుందని పరిశోధకులు తెలిపారు.

¤ చంద్ర మృత్తికకు పేటెంట్ హక్కులు పొందిన ఇస్రో

చంద్రమృత్తికను కృత్రిమంగా తయారుచేసే విధానాన్ని కనుగొన్నందుకు భారత మేధోహక్కుల కార్యాలయం (ఇండియన్ పేటెంట్ ఆఫీస్) ఇస్రోకు పేటెంట్‌ను మంజూరు చేసింది.

» ఈ హక్కులు ఇస్రోకు మే 15, 2014 నాటి నుంచి ఇరవై సంవత్సరాల పాటు ఉంటాయి.

» ఈ ఆవిష్కరణలో ఇస్రోకు చెందిన ఐ. వేణుగోపాల్, ఎస్.ఏ. కన్నన్, వి. చంద్రబాబులతోపాటు... పెరియార్ విశ్వవిద్యాయానికి చెందిన ఎస్. అంబజగన్, ఎస్. అరివళగన్, సీ.ఆర్. పరమశివం, ఎం. చిన్నముత్తు... నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుచిరాపల్లికి చెందిన కె. ముత్తుకుమరన్ తదితరులు భాగస్వాములయ్యారు.

కృత్రిమ మృత్రిక తయారీ ఎందుకంటే..

చంద్రయాన్-2 పరయోగాల్లో భాగంగా విక్రమ్ లాండర్, ప్రజ్ఞాన్ రోవర్ మొదలైన వాటిని పరీక్షించేందుకు ఇస్రోకు చంద్రుని మీద ఉండే వాతావరణాన్ని కృత్రిమంగా తయారుచేయాల్సి వచ్చింది. ఈ ప్రయోగాలకు సుమారు 60 నుంచి 70 టన్నుల చంద్రమృత్తిక అవసరమవుతుంది.

¤ కరోనా నియంతరణకు రైల్-బోట్

కరోనావైరస్ వేగంగా వ్యాపిస్తున్న వేళ రోగులను తాకకుండా వారికి మందులు, ఆహారం, ఇతర వైద్యసేవల్ని అందించేందుకు దక్షిణ మధ్య రైల్వే 'రైల్-బోట్' (ఆర్-బోట్) పరికరాన్ని అభివృద్ధి చేసింది.

» ఈ పరికరాన్ని త్వరలో సికింద్రాబాద్ రైల్వే సెంట్రల్ ఆసుపత్రిలో వినియోగించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది.

ఆర్-బోట్ ప్రత్యేకతలు:

» సెన్సార్ ఆధారిత ప్రత్యేకతలతో రోగుల శరీర ఉష్ణోగ్రతను మొబైల్‌ఫోన్‌లో చూపిస్తుంది. ఉష్ణోగ్రత అసాధారణంగా పెరిగితే అలారం మోగించి అప్రమత్తం చేస్తుంది.

» వైద్యులు, రోగుల మధ్య సంభాషణను రికార్డింగ్ చేస్తుంది.

» 80 కిలోల బరువును తరలిస్తుంది.

» 8 దిక్కుల్లో పనిచేసేందుకు వీలుగా ప్రత్యేక సెన్సార్లు ఉన్నాయి.

» ఒకసారి ఛార్జింగ్‌తో 6 గంటలు పనిచేసేస్తుంది.

¤ కొత్త శిలీంధ్ర జాతికి ట్విట్టర్ పేరు

ట్విట్టర్‌లో కనిపించిన ఓ ఫొటో ఆధారంగా శిలీంధ్రాల్లో కొత్త జాతిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దీనికి కోపెన్‌హాగన్ యూనివర్శిటీకి చెందిన నేచురల్ హిస్టరీ మ్యూజియం ఆఫ్ డెన్మార్క్‌లో జీవశాస్త్రవేత్త విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న అనా సోఫియా రెబొలైరా ట్విటర్ పేరు వచ్చేలా ట్రోగ్లమైసెస్ ట్విట్టరీ అని పేరు పెట్టారు.

» దీన్ని 2018లో అమెరికాకు చెందిన డెరెక్ హెన్నెన్ అనే పీహెచ్‌డీ విద్యార్థి ఒహియో ప్రాంతంలో ఫొటో తీసినట్టు గుర్తించారు.

¤ వేగంగా కొవిడ్‌-19ను నిర్ధారించే 'కోబాస్ 6800'

వేగంగా కొవిడ్‌-19 వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు.. రోబోటిక్స్ సాయంతో పనిచేసే ఆటోమేటిక్ యంత్రం 'కోబాస్ 6800'ను దిల్లీలోని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ)లో అందుబాటులో ఉంచారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హర్షవర్ధన్ దీన్ని జాతికి అంకితం చేశారు.

» 24 గంటల వ్యవధిలో ఇది 1200 నమూనాలను పరీక్షించగలదని హర్షవర్ధన్ పేర్కొన్నారు.

¤ పశ్చిమ కనుమల్లో మూడు కొత్త చేపల గుర్తింపు

పశ్చిమ కనుమల్లో బార్బ్ జాతికి చెందిన మూడు డాకిన్సియా (ఫిలమెంట్ బార్బ్స్ ) చేపలను పరిశోధకులు గుర్తించారు.

» బాంబే నేచురల్ హిసటరీ సొసైటీ (బీఎన్‌హెచ్‌ఎస్), కేరళ యూనివర్సిటీ ఆఫ్ ఫిషరీస్, ఓషియన్ సటడీస్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ (పుణే) శాస్త్రవేత్తలు జన్యు విశ్లేషణ ఆధారంగా జరిపిన పరిశోధనలో వీటిని కనుగొన్నారు.

¤ భారత్‌లో తొలి దేశీయ యాంటీబాడీ డిటెక్షన్ కిట్ తయారీ

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని పుణే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఎలిసా ఆధారిత యాంటీబాడీ పరీక్ష కిట్లను రూపొందించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం 'కొవిడ్ కవచ్ ఎలిసా' అని పేరు పెట్టింది.

» రెండున్నర గంటల్లో ఒకేసారి 90 నమూనాలను ఈ కిట్లు పరీక్షించగలవని కేంద్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ తెలిపారు.

» ఈ కిట్లను భారీస్థాయిలో ఉత్పత్తి చేసేందుకు, సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని జైడూస్ క్యాడిలా సంస్థకు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వీటి ఉత్పత్తి, మార్కెటింగ్ కోసం జైడూస్ సంస్థకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ అనుమతులు ఇచ్చిందని వెల్లడించారు.

¤ సూపర్ క్రిటికల్ సీవో2ను గుర్తించిన శాస్త్రవేత్తలు

భూమిపై తొలిసారిగా సహజసిద్ధమైన 'సూపర్ క్రిటికల్ కార్బన్ డై ఆక్సైడ్'(సీవో౨)ను చైనా శాస్త్రవేత్తలు గుర్తించారు. పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలోని కొన్ని వేడి నీటి బిలాల నుంచి వస్తున్న బుడగల్లో ఇది ఉనసట్లు పేర్కొన్నారు.

» సముద్ర జలాల్లో 1400 మీటర్ల లోతులో 'రామన్ డిటెక్షన్ ఇన్‌స్ట్రుమెంట్'తో పరిశోధించి ఈ ఆవిష్కరణ చేశారు.

» ఈ సూపర్ క్రిటికల్ కార్బన్ డైఆక్సైడ్ ద్రవాల్లో భారీ స్థాయిలో నైట్రోజన్, గుర్తుతెలియని కొన్ని సేంద్రియ పదార్థాలు ఉనసట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

» జీవం ఆవిర్భావానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, సేంద్రియ పదార్థాల పరిరక్షణలో సూపర్ క్రిటికల్ కార్బన్ ఆక్సైడ్ కీలక పాత్ర పోషించి ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

» సూపర్ క్రిటికల్ కార్బన్ డైఆక్సైడ్‌ను డ్రై క్లీనింగ్, పెట్రోలియం సాల్వెంట్లలో వాడతారు. ఇది సహజసిద్ధంగా ఇపహటివరకు లభించలేదు.

¤ సరికొత్త అల్ట్రావయొలెట్ శానిటైజర్‌ను తయారుచేసిన డీఆర్‌డీఓ

అల్ట్రావయొలెట్ సిస్టంను ఉపయోగించుకొని ఎలక్ట్రానిక్ ఉపకరణాలను, కాగితాన్ని శానిటైజ్ చేసే పరికరాన్ని హైదరాబాద్‌లోని డీఆర్‌డీఓ శాస్త్రవేతతలు తయారు చేశారు.

» దీనికి డిఫెన్స్ రిసెర్చ్ అల్ట్రావయొలెట్ శానిటైజర్ అని పేరు పెట్టారు. దీనిసాయంతో మొబైల్ ఫోన్లు, ఐపాడ్లు, కరెన్సీ నోట్లు, చెక్కులు, చలాన్లు, పాసుబుక్కులను శానిటైజ్ చేయవచ్చని పేర్కొన్నారు.

» ఈ సిస్టంలోని ప్రత్యేక పరికరం 360 డిగ్రీల్లో యూవీ కిరణాలు ప్రసరింపజేస్తుంది. దీంతో వాటిపై ఉన్న వైరస్ నాశనమవుతుందని పరిశోధకులు తెలిపారు.

¤ క్రిమినాశక యూవీ టవర్

ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉండే ప్రాంతాలను క్రిమిరహితం చేయడానికి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అతినీలలోహిత కిరణాల(యూవీ)తో కూడిన టవర్‌ను అభివృద్ధి చేసింది. దీనికి 'యూవీ బ్లాస్టర్'గా పేరు పెట్టారు.

» దిల్లీలోని డీఆర్‌డీవో ల్యాబొరేటరీ 'లేజర్ సైన్స్ అండ్ టెక్నాలజీ'లో దీన్ని రూపొందించారు. ల్యాబొరేటరీలు, ఆఫీసుల్లోని కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను ఇది క్రిమిరహితం చేస్తుంది.

¤ బెంగళూరు ఆసుపత్రిలో రోగులకు రోబో సేవలు

వైద్యులు కరోనా వైరస్ బారిన పడకుండా నివారించేందుకు.. బెంగళూరులోని 'పోర్టిస్' ఆసుపత్రిలో రోగులను పరీక్షించేందుకు మిత్ర, మిత్రి అనే రోబోలను ఉపయోగిస్తున్నారు. కృత్రిమ మేధ, పూర్తి దేశీయ పరిజ్ఞానంతో పనిచేసే ఈ రోబోలను 'ఇన్వెంటో' అనే అంకుర సంస్థ రూపొందించింది. దీని ముగ్గురు వ్యవస్థాపక సభ్యుల్లో వరంగల్‌కు చెందిన భరత్‌కుమార్ ఒకరు.

ఇవీ ప్రత్యేకతలు...

మిత్ర, మిత్రి రోబోలు రెండు వారాలుగా పోర్టిస్ ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నాయి.

» ఆసుపత్రికి వచ్చిన వారు మొదట మిత్ర దగ్గరకు వెళ్లి భౌతిక దూరం పాటిస్తూ నిల్చోవాలి. రోగి పేరు, చరవాణి నంబరు, అనారోగ్య లక్షణాలను రోబో అడిగి నమోదు చేసుకుంటుంది. థర్మల్ స్క్రీనింగ్ చేసి శరీర ఉష్ణోగ్రతను తెలుసుకుంటుంది. అనారోగ్య లక్షణాలను బట్టి వచ్చిన వారికి పాసు ఇస్తుంది.

» అక్కడి నుంచి రోగి నేరుగా మిత్రి రోబో దగ్గరకు వెళ్లాలి. లోపలున్న వైద్యులు ఆ రోబోపై ఉండే తెర ద్వారా రోగితో మాట్లాడతారు. కరోనా లక్షణాలు ఉంటే నేరుగా కొవిడ్ వార్డుకు వెళ్లాలని, లేదంటే లోపలకు రావాలని సూచిస్తారు.

¤ వైరస్‌ను బంధించే యాంటీబాడీస్

దక్షిణ అమెరికాలోని లామాస్ ఒంటెల్లో ఉద్భవించే రోగనిరోధక శక్తి అణువులు(యాంటీబాడీస్) కరోనా వైరస్‌ను శరీర కణాల్లోకి జొరబడకుండా నిరోధిస్తాయని అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనం పేర్కొంది.

» ఈ ఒంటెల్లోని ప్రత్యేకమైన యాంటీబాడీస్‌తో ఓ ప్రొటీన్‌ను శాస్త్రవేత్తలు రూపొందించారు. మానవుల్లో, లామాస్ ఒంటెల్లో యాంటీబాడీస్ ఉత్పత్తి తీరు ఒకే తరహాలో ఉంటుందని వారు పేర్కొన్నారు.